# దర్శక దిగ్గజం
# భారతీరాజ కన్నుమూత

- తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి
- భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



చెన్నై : తమిళ చలనచిత్ర చరిత్రలో గ్రామీణ కథలకు సరికొత్త దిశను చూపి, వెండితెరపై పల్లెటూరి అందాలను అత్యంత అద్భుతంగా ఆవిష్కరించిన సినీ దిగ్గజం, 'దర్శక ఇమయం' భారతీరాజా కన్నుమూశారు. తమిళ చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపకుడు, దిగ్గజ దర్శకుడైన భారతీరాజా తుది వీడ్కోలుకు

తరువాయి 2లో

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, జూన్ 11, 2026 | సంపుటి - 20 | సంచిక 260 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## నెహ్రూ రికార్డును
# తిరగరాసిన మోడీ

**అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు**

**ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి**

- బిజెపిని ప్రజలకు చేరువ చేయడంలో మోడీ విజయం
- అంటరాని పార్టీ అన్న ముసుగును తొలగించుకున్న బిజెపి
- మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

తరువాయి 2లో



## ఆధునిక భారతం ఆవిష్కరించిన నెహ్రూ

**ప్రజాస్వామ్య హత్యకు మోడీ సారథ్యం**

**12 ఏళ్ల సుదీర్ఘ పాలనపై జైరామ్ రమేశ్ ఎద్దేవా**

న్యూఢిల్లీ : ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఎన్నికైన ప్రధానుల్లో నిరంతరాయంగా సుదీర్ఘ కాలం కొనసాగిన నేతగా మోదీ రికార్డు సృష్టించారు. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ స్పందిస్తూ మోదీపై విమర్శలు గుప్పించింది. ఆయన స్వయంప్రకటిత మైలురాయిని దాటారేమో కానీ, దేశానికి పెద్ద సమస్యగా పరిణమించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. మోదీ పాలనకు కాకుండా దేశంలో ప్రజాస్వామ్య హత్యకు సారథ్యం వహిస్తున్నారని అన్నారు.

2లో

## మీనాక్షి స్థానంలో
# మహేశ్ కేవత్

**అనూహ్యంగా బిజెపికి కలిసి వచ్చిన అవకాశం**

**మీనాక్షిపై కేసు తెలంగాణ నేతలే ఉప్పందించారు**

**బిజెపి మంత్రి సంచలన వ్యాఖ్యలు**



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో.. బీజేపీ విజయానికి మార్గం సుగమమైంది. ఆ రాష్ట్రంలో మూడో అభ్యర్థిగా మహేశ్ కేవత్‌కు అవకాశం కల్పించిన బీజేపీ.. ఏకగ్రీవంగా విజయం సాధించి మూడు రాజ్యసభ స్థానాల్లోనూ క్లీన్ స్వీప్ చేయడం దాదాపు ఖాయమైంది. మరో ఇద్దరు అభ్యర్థులైన తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్‌ల ఎన్నికను ఖరారు చేసేందుకు ఆ పార్టీకి శాసనసభలో తగినంత మద్దతు ఉంది. దీంతో రాష్ట్ర రాజ్యసభ ఎన్నికల్లో అధికార పార్టీ సంపూర్ణ విజయాన్ని కైవసం చేసుకోనుంది.

2లో



## సుపరిపాలన అతి పెద్ద
# పరీక్ష

**ఎక్స్ వేదికగా మోడీ పోస్ట్**

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. భారత్‌లో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన నిలిచారు. ఈసందర్భంగా తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు.

తరువాయి 2లో

## రౌడీలు, గూండాల పట్ల
# కఠినంగానే వ్యవహరిస్తాం



**ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకు మాత్రమే**

**గంజాయి సాగు చేస్తే రైతు సంక్షేమ పథకాలు నిలుపుదల**

**సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం**

**రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టీకరణ**

ఆదిలాబాద్ : తెలంగాణలో పోలీసింగ్ విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇస్తూ డీజీపీ సీవీ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అనే పేరుతో నేరస్తుల పట్ల సానుభూతి ఉండదని, ప్రజలను గౌరవిస్తాం.. కానీ రౌడీలు, గుండాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మావోయిజం పూర్తిగా అంతమైందన్నారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

2లో

## ప్రైవేట్ కేసును
## అడ్డం పెట్టుకుని కుట్ర

**మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై చామల**



హైదరాబాద్ : మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఓ ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కావాలనే మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ చేశారని విమర్శించారు. బీఎన్ఎస్ యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదన్నారు.

2లో



## భారతీరాజా మృతి
## తీరని లోటు

**ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభూతి**

**నివాళి అర్పించిన మెగాస్టార్ చిరంజీవి**

హైదరాబాద్ : విలక్షణ కథాంశాలతో యావత్ దేశాన్ని మెప్పించిన ఈ 'దర్శక శిఖరం' భారతీరాజా మరణవార్తతో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించేందుకు సినీ ప్రముఖులు, అభిమానులు తరలివచ్చారు.



## మాతృభూమిపై గౌరవం..
# కర్మభూమిపై సంక్షేమం

**దేశానికే అంకితమైన మోడీ జీవితం: పవన్ కళ్యాణ్**

అమరావతి : దేశ సేవలో ప్రధాని మోదీ 4,399 రోజుల పాలన పూర్తి అయ్యిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. మోదీ సేవలను కొనియాడారు. 'మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం.. దేశానికే అంకితమైన జీవితం' అని అన్నారు. దేశానికి నిస్వార్థ సేవ చేస్తున్న ప్రధానమంత్రి మోదీ, ఎన్డీఏ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 12 ఏళ్లలో ఎన్డీయే ప్రభుత్వం ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్‌ను బలమైన దేశంగా తీర్చిదిద్దిందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ భద్రత మరింత పటిష్ఠమైందని, ఆధునికీకరణ దిశగా భారత సాయుధ దళాలకు కొత్త శక్తి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

తరువాయి 2లో



## స్టీల్‌ప్లాంట్ పదం పలికే
# అర్హత కూడా లేదు

**ఐదేళ్ల పాలనలో ఏనాడూ ప్లాంట్‌ను సందర్శించని జగన్**

**ప్రమాదం జరిగితే రాజకీయాలు చేయడం సబబా**

**పాయకరావు పేట అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్న అనిత**

అనకాపల్లి : స్టీల్‌ప్లాంట్ అనే పదం పలికేందుకు కూడా జగన్‌కు అర్హత లేదని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో గాయపడిన కార్మికులను వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ ఆస్పత్రికి వచ్చినా ఆయన పార్టీ కార్యకర్తలు ఏవేవో నినాదాలు చేశారని విమర్శించారు. సీఎం హోదాలో జగన్ ఎప్పుడైనా స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లారా? అక్కడి కార్మికుల సమస్యల గురించి మాట్లాడారా?

2లో

## అమరావతిలో సెంట్రల్
# సెక్రటేరియట్

**కేంద్ర కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా నిర్మాణాలు**

**రూ.2,500 కోట్లతో ఐదు ఎకరాల్లో నిర్మాణానికి అనుమతి**

**17 ఎకరాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెసిడెన్షియల్ కాంప్లెక్స్**

**కేంద్ర కేబినేట్ నిర్ణయం తీసుకుందున్న మంత్రి పెమ్మసాని**



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించిన వివరాల ప్రకారం, అమరావతిలో రూ. 2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అమరావతి నిర్మాణానికి మరింత ఊతమివ్వనుంది. ప్రణాళిక ప్రకారం 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 23 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో అత్యాధునిక ఆఫీస్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నారు.

తరువాయి 2లో

# దర్శక దిగ్గజం భారతీరాజ కన్నుమూత

ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రభావవంతమైన, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతీరాజా అని కొనియాడింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను మరియు మరెన్నో ప్రశంసలను ఆయన అందుకున్నారని గుర్తుచేసింది. భారతీయ సినిమాకు ఆయన అందించిన సహకారం అసమానమైనదని, ఒక దర్శకుడిగా ఎన్నో కాలాతీత క్లాసిక్ చిత్రాలను సృష్టించడమే కాకుండా, నటుడిగానూ తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. 2020లో పలువురు నిర్మాతలతో కలిసి భారతీరాజా 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్'ను స్థాపించారని, ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ అసోసియేషన్ స్థిరంగా వృద్ధి చెంది ప్రస్తుతం 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలకు ప్రాతినిధ్యం వహిస్తోందని సంస్థ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటుల సంక్షేమం కోసం మరియు తమిళ సినిమా సమగ్ర అభివృద్ధి కోసం ఆయన ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారని, అసోసియేషన్ చేపట్టే ప్రతి కార్యక్రమానికి ఆయన నిరంతరం మద్దతుగా నిలిచారని ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ ప్రకటనలో కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అద్భుత చిత్రాలను అందించి, ప్రేక్షకులను అలరించిన ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటును మిగిల్చింది. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా, 1977లో విడుదలైన 16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి అప్పట్లోనే పెద్ద సంచలనం సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమాలను అవుట్‌డోర్‌కు తీసుకొచ్చి, తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని , అక్కడి సహజత్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను అభిమానులు, పరిశ్రమ వర్గాలు ఎంతో గౌరవంగా 'దర్శక ఇమయం' అని పిలుచుకుంటారు. ఆయన కెరీర్‌లో సిగప్పు రోజక్కల్, కిజక్కే పోగుం రైల్, అలైగల్ ఓయ్వతి÷–లలై, ముదల్ మరియాదై, కరుత్తమ్మ వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించారు. ఆయన మృతికి సినీ, రాజకీయ పరిశ్రమకు చెందిన పలువురు సంతాపం తెలిపారు. సిఎం విజయ్ నివాళి అర్పించారు.

# ఆధునిక భారతం ఆవిష్కరించిన నెహ్రూ

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ఒక అద్భుతమైన మంత్రివర్గానికి అధ్యక్షత వహించి.. భారత ప్రధాని అయ్యారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అరుదైన ఆ మంత్రివర్గం పాలనలో ఐదేళ్లలోనే ఆధునిక భారతం ఆవిర్భవించిందన్నారు. 560కి పైగా రాచరిక రాష్ట్రాలను శాంతియుతంగా భారత యూనియన్‌లో విలీనం చేశారని.. భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని అన్నారు. దేశంలోని జమీందారీ వ్యవస్థ రద్దు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు, నీటిపారుదల ప్రాజెక్టులు వంటి నిర్ణయాలతో దేశం ప్రపంచ వ్యవహారాల్లో ఒక శక్తిగా ఆవిర్భవించిందన్నారు. 1947–52 మధ్య నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశం నెలకొల్పిన రికార్డులను మోదీ చరిత్ర నుంచి చెరిపేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. 1952, 1957, 1962 ఎన్నికల్లో నెహ్రూ భారీ మెజారిటీతో విజయం సాధించగా.. 2024లో మోదీకి కనీస మెజారిటీ కూడా రాలేదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. ప్రధాని కావడానికి ఎన్డీఏ నేతలకు తాయిళాలు ఇచ్చి మద్దతు కూడగట్టుకోవాల్సి వచ్చిందన్నారు. మోదీ పరిపాలనలో స్వతంత్ర ఎన్నికల సంఘం, పవిత్రమైన ఓటర్ల జాబితా వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ముప్పులో పడ్డాయన్నారు. పేపర్ లీక్‌ల కుంభకోణాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ఎన్నో ప్రభుత్వ ఆస్తులను కొందరు ధనవంతుల పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు ఇతర వెనకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్లను బలహీనపరుస్తున్నారని విమర్శించారు.

# భారతీరాజా మృతి తీరని లోటు

ఈ విషాద సమయంలో మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూ అత్యంత ఎమోషనల్ అయ్యారు. భారతీయ చలనచిత్ర రంగం ఇవాళ ఒక అసాధారణ కథకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి మట్టి పరిమళాలను, అచ్చమైన మానవ సంబంధాల సున్నితత్వాన్ని, అమాయకత్వంతో కూడిన ప్రేమను, సామాన్యుల జీవితాల్లోని భావోద్వేగాలను వెండితెరపై అద్భుతమైన కావ్యాలుగా మలిచిన ఘనత భారతీరాజా గారికే దక్కుతుందని చిరంజీవి కొనియాడారు. ఆయన సృష్టించిన చిత్రాలు కేవలం ప్రేక్షకులను అలరించడమే కాకుండా, రాబోయే ఎన్నో తరాల యువ దర్శకులకు దిక్సూచిలా, స్ఫూర్తిప్రదాతగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1987లో భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన క్లాసిక్ ఎమోషనల్ డ్రామా 'ఆరాధన' చిత్రంలో తామిద్దరం కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను చిరంజీవి ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఆ సినిమాలో తాను పోషించిన 'పులిరాజు' అనే వైవిధ్యమైన పాత్ర తన కెరీర్‌లో ఎప్పటికీ ప్రత్యేకమని, అటువంటి గొప్ప పాత్రను తనతో చేయించిన అదృష్టం ఆ దర్శకేంద్రుడి వల్లే దక్కిందని చెప్పారు. షూటింగ్ సమయంలో సినిమా పట్ల భారతీరాజా గారికి ఉన్న ప్యాషన్, ఆయన చూపించిన అంకితభావం, అంత పెద్ద దర్శకుడైనా ఆయనలో ఉన్న నిరాడంబరత్వం తన మనసుపై ఎనలేని ముద్ర వేశాయని మెగాస్టార్ గుర్తుచేసుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా ఆయన చిత్రాల ద్వారా ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారని పేర్కొంటూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భారతీరాజా గొప్ప సృష్టికర్త

### దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ నివాళి

అమరావతి,జూన్10 : ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లెజెండరీ దర్శకుడు భారతీరాజా మృతి పట్ల స్పందిస్తూ ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన భారతీరాజా మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన వర్మ.. ఆయన కేవలం ఒక దర్శకుడు మాత్రమే కాదని, సినిమా రంగాన్ని కొత్త కోణంలో చూపించిన ఒక గొప్ప సృష్టికర్త అని వర్మ అభివర్ణించారు. భారతీయ చలనచిత్ర రంగానికి 'శ్రీదేవి' లాంటి దేశంలోనే అతిపెద్ద లేడీ సూపర్ స్టార్‌ను అందించడమే కాకుండా.. సత్యజిత్ రే మార్క్ 'యదార్థవాదాన్ని' హృషికేష్ ముఖర్జీ తరహా 'పాత్రలను', బసు ఛటర్జీ శైలి 'సిట్యుయేషనల్ కామెడీలను' భారతీరాజా అద్భుతంగా మిక్స్ చేశారంటూ వర్మ చెప్పుకొచ్చాడు. నేల విడవని సంప్రదాయాలు, మన మూలాలకు దగ్గరగా ఉండే కథలతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆయన కనెక్ట్ చేశారు. భాషలతో సంబంధం లేకుండా అందరి హృదయాలను గెలుచుకున్న ఆయన ఒక నిజమైన సృష్టికర్త అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకొచ్చాడు.

# నెహ్రూ రికార్డును తిరగరాసిన మోడీ

1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెసేతర పార్టీ తరఫున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా పదేళ్లు పనిచేసి రికార్డు సాధించిన మోదీ.. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. ఈ రకంగా ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును నేటితో మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. బిజెపి అంటే ఒకప్పుడు అంటరాని పార్టీ. బీజేపీ అంటే బ్రాహ్మణుల పార్టీ అనే భావన. కానీ ఇప్పుడా భావన లేదు. బిజెపి సిద్దాంతాలను పూర్తిగా మార్చేసిన ఘనత మోడీదే. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే బీజేపీలో చేరాలంటే ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉండాలనే నిబంధనలకు నీళ్లొదిలారు. ఎవరైనా చేరొచ్చని, బీజేపీ కూడా మిగతా పార్టీల్లాంటిదేనని లిబరల్ లుక్ ఇచ్చారు. బీజేపీ అంటే పెద్దగా ఆసక్తి లేనివాళ్లు, అసలు రాజకీయాలపై ఇంట్రస్ట్ లేని వాళ్లు కూడా మోడీని చూసి పార్టీలో చేరుతున్నారని బీజేపీ నేతలే ఒప్పుకుంటున్న పరిస్థితి. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. బుధవారం తో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు వరుసగా 4,398 రోజులు పని చేశారు. ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం భారత ప్రధానిగా కొనసాగిన వారి జాబితాలో ఇందిరాగాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు పదవిలో ఉన్నారు.

# మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌కు కీలక స్థానం లభించిందని, జీ–20 సమ్మిట్ విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రపంచ దృష్టి భారత్ వైపు మళ్లిందని పేర్కొన్నారు.గ్లోబల్ సౌత్‌కు బలమైన స్వరంగా భారత్ ఎదిగిందని వ్యాఖ్యానించారు. డిజిటల్ ఇండియా విప్లవం ద్వారా ప్రజలకు సేవలు చేరువయ్యాయని పవన్ అన్నారు. జనధన్–ఆధార్–మొబైల్ అనుసంధానంతో పారదర్శక పాలన సాధ్యమైందని చెప్పారు. యూపీఐ, డీబీటీ వ్యవస్థలతో డిజిటల్ చెల్లింపులు వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల మందికి వైద్య భరోసా లభిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు సొంత ఇళ్ల కల సాకారమవుతోందని పవన్ ప్రస్తావించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు సదుపాయం కల్పించారన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాల్లో భారీ అభివృద్ధి సాధించారని చెప్పారు. వందే భారత్ రైళ్లతో రవాణా రంగంలో కొత్త శకం మొదలైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయ మని ఉప ముఖ్యమంత్రి అన్నారు. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వికసిత భారత్ 2047 సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామ్యం వహిస్తుందన్నారు. భిన్నత్వమే భారతదేశ బలమని, భాషలు భారత గర్వకారణమన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, విభజన శక్తులను ధీటుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. జై హింద్.. జై భారత్ అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# స్టీల్‌ప్లాంట్ పదం పలికే అర్హత కూడా లేదు

మృతుల కుటుంబాలకు స్టీల్‌ప్లాంట్, కేంద్రం, రాష్ట్రం పరిహారం ఇచ్చాయి. మృతుల కుటుంబాలకు రూ.కోటి కంటే ఎక్కువ పరిహారం అందుతుంది. చనిపోయిన ఒప్పంద కార్మికుల కుటుంబానికి కూడా పరిహారం, ఉద్యోగం ఇస్తున్నాం. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయంగా విమర్శలు సరికాదని మంత్రి అనిత అన్నారు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.5.46 కోట్లు కేటాయించి, పనులు చేపట్టామని పేర్కొన్నారు.రాబోయే మూడేళ్లలో నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అనిత వ్యాఖ్యానించారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని పర్యాటకంగా కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై హోంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఫొటోలతో సహా వివరించారు. ÷ాయకరావుపేట నియోజకవర్గంలో రెండేళ్లలో సుమారు రూ.1,150 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అనిత చెప్పుకొచ్చారు.పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని పంచాయతీరాజ్‌లో 871 పనులకు గానూ, రూ.118 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి కోసం 172 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో ఆర్ అండ్ బీలో 36 పనులకు గానూ 137 కిలోమీటర్ల రోడ్డు, రూ.130 కోట్లతో అభివృద్ధి చేశామని వివరించారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించటం కోసం రూ. 66 కోట్లతో 244 పనులు చేపట్టామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# మీనాక్షి స్థానంలో మహేశ్ కేవత్

ఈ నేపథ్యంలో మహేశ్ కేవత్ రాజకీయ నేపథ్యం ఏమిటో ఓసారి పరిశీలిస్తే.. ఆయనో సీనియర్ బీజేపీ నేత. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో పాటు బీజేపీ సంస్థాగత నెట్‌వర్క్‌తో ఆయనకు సుదీర్ఘ అనుబంధం ఉంది. చిన్నప్పటి నుంచే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం కలిగి ఉన్న కేవత్.. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ , బీజేపీ యువజన విభాగంలో పలు బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా మంత్రిగానే కాకుండా సంఘ్ పరివార్‌లోనూ వివిధ హోదాల్లో పనిచేశారు. అంతేకాకుండా.. రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ బోర్డు ఛైర్మన్‌గానూ సేవలందించారు. ఆ రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్, కేవత్ సామాజిక నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ.. హిందూ పురాణాలలో పూజ్య పురుషుడైన నిషాద్ రాజ్ వారసత్వ కొనసాగింపునకు ఆయన నామినేషన్ నిదర్శనమని పేర్కొన్నారు. నటరాజన్ నామినేషన్ పత్రాలలో అనేక లోపాలున్నాయని, కొన్ని వివరాలను ఆమె దాచిపెట్టారని బీజేపీ ఆరోపించింది. తెలంగాణలోని ఓ కోర్టులో ఆమెపై ఉన్న పెండింగ్ కేసు విషయాన్ని వెల్లడించలేదనేది ఆ పార్టీ లేవనెత్తిన కీలక అభ్యంతరాలలో ఒకటి. పరిశీలన ప్రక్రియలో ఎన్నికల అధికారులు అభ్యంతరాలను స్వీకరించడంతో ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో రాజ్యసభ పోటీలో కాంగ్రెస్ సవాలుకు దాదాపుగా తెరపడినట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు కైలాష్ విజయ్ వర్గియా సంచలన వ్యాఖ్యలు చేశారు. మీనాక్షీనటరాజన్ మీద తెలంగాణలో కేసుల గురించి టీ కాంగ్రెస్ నేతలే తమకు సమాచారం ఇచ్చారని బాంబు పేల్చారు. ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. 'అసలు మీనాక్షీనటరాజన్ మీద తెలంగాణలో కేసు నమోదైనట్టు మాకు తెలియనే తెలియదు. తెలంగాణ కాంగ్రెస్ నుంచే ఆ సమాచారం మాకు వచ్చింది. అక్కడి కాంగ్రెస్ పార్టీ నేతలే మాకు ఈ సమాచారం ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. అక్కడి నుంచే మాకు ఈ కేసు పత్రాలొచ్చాయి. దీనిని బట్టి కాంగ్రెస్‌లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి' అని వ్యాఖ్యానించారు. మొత్తంగా కైలాష్ విజయ్ వర్గియా వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో పెను ప్రకంపనలకు దారితీశాయి. మీనాక్షికి, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, బీజేపీకి అనుకూలంగా కొందరు టీ కాంగ్రెస్ నేతలు కోవర్ట్ రాజకీయాలు నడుపుతున్నారని ఇప్పటికే కొన్ని వార్తలొచ్చాయి. కైలాష్ వర్గియా వ్యాఖ్యలు ఇందుకు మరింత బలాన్ని చేకూర్చాయని పలువురు కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# రౌడీలు, గూండాల పట్ల కఠినంగానే వ్యవహరిస్తాం

గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్న సిబ్బందిని కొత్త విభాగాలకు బదిలీ చేస్తూ, వారి సేవలను ఇతర కీలక రంగాల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని డీజీపీ పేర్కొన్నారు. వాటి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూపాలపల్లి, ఏటూరు నాగారం, నర్సంపేట, ఆదిలాబాద్ తదితర అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఉందని ప్రస్తావించారు. గంజాయి సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, రైతుబంధు కూడా నిలిపి వేస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ప్రధాన సవాల్‌గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అద్భుతంగా పనిచేస్తున్నారని డీజీపీ ప్రశంసించారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ సైతం మారాల్సిన అవసరం ఉందని, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇక, ప్రజలకు భరోసా ఇచ్చే పోలీసింగ్ కొనసాగుతుంది. కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులతో ఫ్రెండ్లీగా ఉంటామని వ్యాఖ్యానించారు. రౌడీషీటర్లు, తదితర నేరస్తుల విషయంలో కఠినంగానే ఉంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే ఎవరినీ కూడా వదలబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో నక్సలైట్ల సమస్య లేదని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో రోడ్డుప్రమాదాల్లో..1.70 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని డీజీపీ చెప్పుకొచ్చారు. ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రజలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. మైనర్ల డ్రైవింగ్.. దేశంలో పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. తల్లిదండ్రులు వారికి వాహనాలు కొనిస్తున్నారని.. అందువల్లే ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. అన్నీ సమస్యలు పోలీసులతోనే పరిష్కారం కావని... ప్రజల సహకారం చాలా అవసరమని చెప్పుకొచ్చారు.

# ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

### అత్యధిక కాలం ప్రధానిగా నెహ్రూ రికార్డు బ్రేక్

### మీనాక్షి వ్యవహారం ఎన్నికల సంఘం పరిధిలోనిదన్న బండి

కరీంనగర్,జూన్10 : భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు

# అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్

ఇందులో రెండు భారీ టవర్లను ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకుని రానున్నారు. అలాగే 1,800 కార్లకు పార్కింగ్ సదుపాయాన్ని కల్పించేలా ఆధునిక మౌలిక వసతులతో ఈ కార్యాలయ సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇదే ప్రాజెక్టులో భాగంగా రూ.1,234 కోట్ల వ్యయంతో 17 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ను కూడా నిర్మించనున్నారు. 11 టవర్లలో మొత్తం 1,568 నివాస క్వార్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ వినియోగం, కమ్యూనిటీ హాల్స్, ఆధునిక సదుపాయాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా ఈ నివాస సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. 2018లో తొలిసారిగా ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు పలు కారణాలతో ముందుకు సాగకపోయినా, 2024 తర్వాత వేగం పుంజుకుని ప్రస్తుతం ఆమోద దశకు చేరుకుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, కేంద్ర ఆర్థిక శాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులు లభించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం వల్లే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాధ్యమైందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అమరావతిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు రాజధాని అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. అమరావతిలో రూ.2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర పడిందని వివరించారు.

# సుపరిపాలన అతిపెద్ద పరీక్ష

'ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతున్నారు.

# ప్రైవేట్ కేసును అడ్డంపెట్టుకుని కుట్ర

బీజేపీ.. ఎన్నికలను వాళ్ల ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోందన్నారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లకు అవకాశం ఉందని.. కాంగ్రెస్‌కు ఒక రాజ్యసభ వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెడుతోందని ప్రశ్నించారు. ముందు నుంచే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ చూసిందని వ్యాఖ్యానించారు. బీజేపీ చేస్తున్న కుటిల రాజకీయం గురించి దేశ ప్రజలకు తెలియాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అని విమర్శించారు. రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేస్తే ఎప్పటికీ అధికారంలోకి రారని చామల కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# మోడీకి వివిధ దేశాల నేతల అభినందనలు

### ఎక్స్ వేదికగా విషెస్ తెలిపిన మెలోనియా

న్యూఢిల్లీ,జూన్10 : ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ దేశాధినేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య బలపడుతోన్న సంబంధాలను ప్రస్తావిస్తూ ఆమె ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీకి నా అభినందనలు. ఇటీవల రోమ్‌లో మళ్లీ మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇరుదేశాల ప్రజల కోసం కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ఒక ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సంయుక్తంగా ప్రారంభించడం కూడా మంచి విషయం' అని మెలోనీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కలిసి ఉన్న ఫొటోను ఆమె పంచుకున్నారు. 'భారత్‌లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన ప్రధాని మోదీకి అభినందనలు. ఈ ఘనత ఆయన దశాబ్దాల ప్రజాసేవకు, నాయకత్వానికి ఒక శక్తిమంతమైన నిదర్శనం' అని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. చారిత్రక మైలురాయికి చేరుకున్న ప్రధాని మోదీకి అభినందనలు. భారతదేశ అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని పెంపొందించడంలో ఆయన ఎంతో కృషి చేశారు. భారత్‌తో ఉన్న సన్నిహిత, అవకాశాలను విస్తరించడంలో సహకారాన్ని కొనసాగించేం దుకు నేను ఎదురుచూస్తున్నా. మోదీ ఇలాంటి మరెన్నో ఘనతలు సాధించాలని.. భారత ప్రజలు శాంతి, శ్రేయస్సులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నా అంటూ మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం అభినందనలు తెలిపారు.

## చిత్రపరిశ్రమ గొప్ప దర్శకుడిని కోల్పోయింది

### నటి ఖుష్బూ సుందర్ భావోద్వేగ పోస్ట్

చెన్నై,జూన్10 : లెజెండరీ దర్శకుడు భారతీరాజా మరణ వార్తతో దక్షిణాది సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. భారతీరాజాతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ సందేశాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ నటి ఖుష్బూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. భారతీరాజా మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిందని ఆమె పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ ఒక గొప్ప దర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పోస్ట్లో ఖుష్బూ మాట్లాడుతూ.. మనందరికీ ఎంతో ఇష్టమైన దర్శకుడు భారతీరాజా ఇక లేరనే వార్త నమ్మలేకపోతున్నాను. ఆయన మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన రూపొందించిన సినిమాలు ఒక ప్రమాణంగా నిలిచాయి. భవిష్యత్తులో వచ్చే తరాల దర్శకులకు, సినిమా ప్రేమికులకు ఆయన చిత్రాలు ఒక మార్గదర్శకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు. భారతీరాజాతో తనకు ఉన్న ఓ మధుర జ్ఞాపకాన్ని కూడా ఖుష్బూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నన్ను రెండు జడలతో చూపిస్తూ ఒక అందమైన సినిమా చేయాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. ఆ ప్రాజెక్ట్ గురించి చాలాసార్లు మాట్లాడేవారు. కానీ ఇప్పుడు ఆ కల ఇక ఎప్పటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఖుష్బూ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అభిమానులు కూడా ఆమె పోస్ట్‌కు స్పందిస్తూ భారతీరాజా గురించి తమ జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. గ్రామీణ నేపథ్య కథలకు కొత్త అర్థం చెప్పిన దర్శకుడిగా భారతీరాజా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రేమ, కుటుంబ బంధాలు, మానవ సంబంధాలను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించిన ఆయన చిత్రాలు తరతరాల ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. భారతీరాజా మరణంతో ఒక గొప్ప దర్శకుడి యుగానికి ముగింపు పలికినట్లైందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన సృష్టించిన పాత్రలు, తెరకెక్కించిన కథలు, తెలుగు-తమిళ సినీ పరిశ్రమలకు అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అభిమానులు పేర్కొంటున్నారు.

## స్థిరాస్థి వ్యాపారి అరుణ్ కుమార్ దురాగతం

### భార్యపై అనుమానంతో కాల్పులు

### అక్కడిక్కడే మృతి చెందిన ఇల్లాలు

హైదరాబాద్,జూన్ 10 : ఓ స్థిరాస్తి వ్యాపారి అనుమానంతో భార్యను తుపాకీతో కాల్చి చంపాడు. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న అరుణ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మాట్లాడుకుందామని చెప్పి మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున ఇంటికి వచ్చిన అరుణ్.. భార్య నిషారాణిపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. కాల్పుల శబ్దం విన్న స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొదటి భార్యకు విడాకులిచ్చిన అరుణ్ కుమార్.. ఆమె సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. 3 నెలల క్రితం అంబర్‌పేటలో వాహన తనిఖీలు చేస్తుండగా.. అరుణ్‌కుమార్ తుపాకీతో పోలీసులకు చిక్కాడు. తుపాకీ సీజ్ చేయడంతో పాతబస్తీకి చెందిన స్నేహితుల ద్వారా మరో తుపాకీ కొనుగోలు చేసి దారుణానికి పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

## బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంతాపం

హైదరాబాద్,జూన్10 : కోలీవుడ్ దర్శక దిగ్గజం భారతీరాజా మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతో కలిచివేసిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. భారతీయ సినిమాను వినూత్న మార్గంలో నడిపించిన మహోన్నత కళాకారుడు భారతీరాజా అని కేటీఆర్ కొనియాడారు. ఆయన రూపొందించిన సినిమాలు తరతరాలపాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. భారతీరాజా మరణం తమిళ సినీపరిశ్రమే కాకుండా భారతీయ సినిమాకు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన కుటుంబ సభ్యులకు, సినీ పరిశ్రమకు చెందిన సహచరులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీరాజా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## గచ్చిబౌలిలోని హిల్ రీడ్జ విల్లాలో దోపిడి కేసు

హైదరాబాద్ : గచ్చిబౌలిలోని హిల్ రీడ్జ విల్లాలో దోపిడి కేసును 24 గంటల్లో ఛేదించామని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ దోపిడికి పాల్పడిన ఇద్దరు నేపాలీ దొంగలను ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేశామన్నారు. వారి వద్ద నుంచి 7 కిలోల బంగారంతోపాటు కిలోన్నర వెండి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దోపిడి జరిగిన వెంటనే ఫిర్యాదు అందడంతో.. ఆరు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిందితులకంటే ముందే భారత్, నేపాల్ సరిహద్దుల్లోకి ఆయా బృందాలు చేరుకున్నాయని వివరించారు. తద్వారా నిందితులను అరెస్ట్ చేయడం సులువైందన్నారు. బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని న్యాయస్థానంలో నిందితులను హాజరు పరిచి అనంతరం హైదరాబాద్‌కు తీసుకోస్తామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఇంట్లో నేపాలీ పని మనుషులను పెట్టుకొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు డీసీపీ సూచించారు.

# ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు

### టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ

### ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

### బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్

### ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్ 10 : ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

## మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

### పాదచారులకు ఇబ్బంది కలిగించడంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,జూన్ 10 : మెట్రోస్టేషన్ల కింద పాదచారుల కోసం కేటాయించిన ఫుట్‌పాత్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటుపై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పాదచారులు నడిచే ప్రాంతాలను లీజుకు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణ సందర్భంగా న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరాలు సమర్పించారు. మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల విషయంలో ఇప్పటికే జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న జీహెచ్ఎంసీ, మెట్రోస్టేషన్ల కింద ఉన్న వాణిజ్య స్టాళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో హైకోర్టు ఫుట్‌పాత్ స్థలాన్ని లీజుకు లేదా అద్దెకు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. పాదచారుల కోసం ఉద్దేశించిన ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలకు అనుమతి ఇవ్వడం ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశంపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారో పూర్తి నివేదికను సమర్పించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఆర్ఎంఎల్‌లకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## కోలివింగ్ హాస్టళ్లపై విచారణ చేయాలి

### ప్రభుత్వానికి విహెచ్ డిమాండ్

హైదరాబాద్,జూన్ 10 : ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం

### ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్‌తో ఎంఓయూ

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా విస్తరించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఏపీ టూరిజం శాఖ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ మధ్య చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. విశాఖపట్నంలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు 41వ ఐఏటీవో వార్షిక సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ వార్షిక సదస్సు సందర్భంగా ఒప్పందం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా పర్యాటక రంగానికి చెందిన ప్రముఖులు, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకునుందని టూరిజం శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్‌కు అనుగుణంగానే ఐఏటీవోతో భాగస్వామ్యం ఏర్పడిందన్నారు. 41వ ఐఏటీవో వార్షిక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం ఏపీకి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖలో జరిగే ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలోని బీచ్‌లు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, వారసత్వ సంపద వంటి పర్యాటక విశేషాలు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం లభిస్తుందని మంత్రి దుర్గేశ్ చెప్పారు. ఒప్పందం ద్వారా ఏపీకి విదేశీ పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని మంత్రి దుర్గేశ్ వివరించారు. సెప్టెంబర్‌లో జరిగే సదస్సుకు దాదాపు వెయ్యి మంది అంతర్జాతీయ టూరిజం ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక టూర్ ఆపరేటర్లకు ప్రోత్సాహంగా ఐఏటీవో సభ్యత్వ నమోదు ఫీజులో 50 శాతం ప్రత్యేక రాయితీ కల్పించడంతో పాటు రూ.10వేల జాయినింగ్ ఫీజును పూర్తిగా మినహాయించినట్లు దుర్గేశ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పర్యాటక రంగంలో ఇప్పటికే రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరగడంతో భారీ ప్రాజెక్టులు ముందుకు వస్తున్నాయని మంత్రి దుర్గేశ్ చెప్పుకొచ్చారు. ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి అవకాశాలూ పెరుగుతాయని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు. ఈ సదస్సు జాతీయ ట్రావెల్ ట్రేడ్, పర్యాటక రంగ అగ్రనేతల సమక్షంలో ఏపీలోని వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించేందుకు అరుదైన వేదికగా నిలవనుందని మంత్రి దుర్గేశ్ అభిప్రాయపడ్డారు.

## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

### గిరిజన హక్కుల పరిరక్షణకు చట్టం కీలకం

### పీసా చట్టంపై వర్క్‌షాపు ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జూన్ 10 : పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు. పీసా చట్టం అమలుకు గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పించాలన్నారు.

## రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు

### తెలంగాణలో ఇక బిజెపిదే తదుపరి అధికారం

### బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ జోస్యం

భువనగిరి,జూన్ 10 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డికి ఘోర ఓటమి తప్పదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి చదువు రాదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం భువనగిరిలో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌పై ఈ రాష్ట్రంలో కేసు ఉన్నట్లు ఎన్నికల సంఘానికి ఎలా తెలిసిందంటూ సందేహం వ్యక్తం చేశారు. ఇది రేవంత్ రెడ్డి కుట్రో, కాంగ్రెస్ పార్టీ కుట్రో వాళ్లే తెలుసుకోవాల్సి ఉందని బీజేపీ ఎంపీ అభిప్రాయపడ్డారు. బీజేపీ నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండడం సహజమన్నారు. నరేంద్రమోదీ చరిష్మాను ఓట్లుగా మార్చుకోవడంలో తెలంగాణ బీజేపీ విఫలమైందని విమర్శించారు. అక్రమ ఇసుక రవాణాకు లారీలు దొరుకుతున్నాయి.. కానీ ధాన్యం రవాణాకు దొరకడం లేదా? అంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కంటే తెలంగాణలో బీజేపీ విజయం సాధించడం సులభమన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి 32 లక్షల టన్నుల బియ్యం బకాయిగా ఉందని చెప్పారు. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రతిపక్షం లేదన్నారు. కానీ నేడు చాలా ప్రతిపక్షాలు ఉన్న సమయంలో 12 ఏళ్ల పాటు మోదీ ప్రధానిగా ఉన్నారని ఎంపీ అర్వింద్ వివరించారు.

## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

### అక్కడి కి రావద్దంటే..మీ జాగీరా అనడంలో తప్పేముంది

### ఉత్తర,దక్షిణ్యాది విభేదాలు దేశానికి ప్రమాదకరం

### మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ,జూన్ 10 : జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని.. విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## 370 రద్దుతో ..నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మున్నెన్నడూ చూడని ఒక అరుదైన మైలురాయి ఆవిష్కృతం అయ్యింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరిట ఏడు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధాని రికార్డును ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ బద్దలు కొట్టారు. ఇక ప్రధానిగా మోడీ సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా భారతదేశ చరిత్ర గతిని తిప్పేవని చెప్పుకోక తప్పదు. ప్రధానంగా నెహ్రూ 370 ఆర్టికల్ పెట్టి కశ్మీర్‌ను ఇండియాకు దూరం చేస్తే..అదే 370ని రద్దు చేయడం ద్వారా ప్రధాని మోడీ చారిత్రక నిర్ణయం తీసుకుని, కాశ్మీర్‌ను భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేశారు. అలాగే కాశ్మీర్ ఇప్పుడు సంపూర్ణంగా విలీనం కావడంతో పాటు, అక్కడ వేర్పాటువాద, ఉగ్రవాద మూకలను క్రూకటి వేళ్లతో పెరివేశారు. మోడీ దృఢ సంకాల్పినికి...చరిత్రాత్మక నిర్ణయానికి ఇది నిదర్శనంగా చూడాలి. పటేల్ తరహాలో దేశంలో ఐక్యత సాధించే యత్నాలను నేటికీ మోడీ కొనసాగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసిన మోడీ.. వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చి, సందిగ్ధ రాజకీయ పరిస్థితులను దాటుకుంటూ సగర్వంగా 4,399 రోజులు పూర్తి చేసుకోవడం చిన్న విషయం కాదు. తద్వారా దేశ రాజకీయాల్లో ఒకే ఒక్కడుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత రాజకీయాల్లో జూన్ 10, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోడీ అధిగమించారు. అంతేగాకుండా అందరికీ దూరంగా,అంటరాని పార్టీగా ఉన్న బిజెపిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కూడా మోడీదని చెప్పాలి. అందుకు ఆయనకు కుడిభుజంగా పనిచేస్తున్న అమిత్ షా వ్యూహాలను కూడా తక్కువ చేయలేం. ఈ ఇద్దరి జంట దేశంలో భారతీయ జనతాపార్టీ పునాదులను బలోపేతం చేసిందనడంలో సందేహం లేదు. ఇక మోడీ తీసుకున్న నిర్ణయాల్లో మరోటి అయోధ్య సమస్యకు చెక్ పెట్టడం. రావణ కాష్టంలా ఉన్న అయోధ్య సమస్యను సుప్రీం కోర్టు ముందుంచి పరిష్కరించగలగడం చారిత్రాత్మక విజయంగా చూడాలి. కోటానుకోట్ల హిందువుల గుండెల్లో ఇది చిరస్మరణీయ నిర్ణయంగా నిలిచిపోయింది. ట్రిపుల్ తల్లాక్ వంటి అనాగరిక చట్టాలను కూడా రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రధానంగా ఉమ్మడి పౌరస్మృతి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే.. భారత్‌లో విభజన రాజకీయాలకు చెక్ పడనుంది. అలాగే మహిళా బిల్లును గట్టెక్కించే ప్రయత్నంలో ఓ అడుగు పడింది. అంతేకాకుండా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించేలా ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం మోడీ ప్రతిభకు నిదర్శనంగా చూడాలి. అలాగే అనేక దేశాల్లో పర్యటించి భారత్ ప్రతిభను చాటడమే గాకుండా ఆయా దేశాలతో సంబంధ బాధంవ్యాలను బలోపేతం చేయడంలో అద్భుత విజయం సాధించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆయన కూడా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. తొలి ప్రధానిగా నెహ్రూపై దేశ పునర్నిర్మాణ  బాధ్యత లు పడ్డాయి. అదే స్వతంత్ర భారతాన్ని పటిష్ఠమైన పునాదులతో పదిలంగా నిర్మించడం.. అంతేకాదు పేదరికంలో మగ్గిపోతున్న, శతాబ్దాల బానిసత్వంతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతిని సగర్వంగా తలెత్తుకు నిలిపేలా చేయడం. ఇవి మరే ప్రధానికీ ఎప్పుడూ ఎదురుకాని కఠిన సవాళ్లు అనడంలో సందేహం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని సమర్థంగా నిభాయించిన నెహ్రూ.. దేశంపై చెరిగిపోలేని ముద్ర వేశారు. అందుకు ఆనాటి ఉప ప్రధాని పటేల్ చేదోడువాదోడుగా నిలిచారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా నిలబెట్టారు. అంతకుముందు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన నెహ్రూ.. ఆ తర్వాత స్వతంత్ర భారత తొలి ప్రధానిగా.. అటు స్వయంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, ఇటు దేశ ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ.. పాలన సాగించారనడంలో సందేహం లేదు. అయితే పదవీకాలం ప్రకారం ఇన్నాళ్లుగా చెక్కుచెదరని చారిత్రక రికార్డు నెహ్రూ పేరిట ఉండగా ప్రధాని మోడీ ఇప్పుడు దానిని అధిగమించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధిగా ఎన్నికై దేశానికి ప్రధాన మంత్రిగా ప్రాతినిథ్యం వహించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటిదాకా 15 మంది ప్రధాన మంత్రులు గా ప్రాతినిథ్యం వహించారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో బీజేపీ తరఫున నరేంద్రమోడీ సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా అరుదైన రికార్డును కొన్నేళ్ల క్రితమే సొంతం చేసుకున్నారు. ఇప్పుడు నెహ్రూ రికార్డును అధిగమించారు. అలాగే కోట్లాది మంది భారతీయులకు ఆరాధ్యనేతగా ఎదిగారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మామూలు విషయం కాదు.  ఇది దేశ చరిత్రలోనే ఓ అరుదైన మైలురాయిగా నిలిచిపోనుంది. 2014లో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్రమోడీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఆయనను ప్రజలకు చేరువ చేస్తున్నాయి. 370 రద్దు, ట్రిపుల తలాక్ రద్దు, అయోధ్య, మహిళా బిల్లు వంటివన్నీ మోడీకి జననీరాజనం పట్టేలా  చేసినవే. దేశంలో రాష్ట్రప్రభుత్వ అధినేతగా.. దేశాధినేతగా నరేంద్రమోడీది ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా నరేంద్ర మోడీ దేశానికి రోల్ మోడల్ అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి మంత్రి పదవికి రాజీనామా చేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. సమర్థ నాయకత్వం..సుస్థిర పాలనతో భారత రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రభుత్వ పాలనలో వివిధ రికార్డుల్ని బ్రేక్ చేశారు. సరికొత్త రికార్డులను నెలకొల్పి సంచలన నిర్ణయాలకు కారకులయ్యారు. సాంకేతికం గా చూస్తే నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం మోడీ కంటే కచ్చితంగా ఎక్కువే. కానీ నెహ్రూ మొదటి సారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు. కానీ, 2014 మే 26న మొదటిసారి నేరుగా ప్రజా బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రధాని పీఠం అధిరోహించిన నరేంద్ర మోడీ, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజామోదంతోనే ఈ రికార్డు సొంతం అయ్యింది.

# ప్రజాస్వామ్యంలో వరుస విజయాలు అరుదు



### ప్రజానేతగా గుర్తింపు పొందం కూడా అరుదే

### వరుస విజయాలతో గుర్తింపు పొందిన మోడీ

న్యూఢిల్లీ,జూన్10 : ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల్లో విజయం సాధించడం, ప్రజానేతగా గుర్తింపు పొందడం అరుదైన విషయం.  ఏ పార్టీ అయినా.. ఏ నేత సామర్థ్యానికైనా ఇదే గీటురాయి. అందుకే గెలుపు కోసం రాజకీయ పార్టీలన్నీ నానా తిప్పలు పడుతుంటాయి. రాష్ట్రాల్లో విజయం సాధించటానికే అనేక ఢక్కామొక్కీలు తినాలి. ఇక దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడం ఆషామాషీ విషయం కానే కాదు. దేశ రాజకీయాల్లో రాణించడం, సమర్థ నాయకత్వం-సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆషామాషీకాదు. ఒక్కసారి ఎలాగోలా గెలిచినా.. వరుసగా రెండోసారి గెలవడం అంత తేలిక కాదు. అలాంటిది వరుసగా మూడోసారి కూడా జయకేతనం ఎగరవేయటం అన్నది కేవలం మోడీకి మాత్రమే సాధ్యమయ్యింది.  పుష్కరకాలంగా ప్రధానిగా కొనసాగిన తర్వాత కూడా.. ఇప్పటికీ దేశంలో అత్యంత ఆదరణ ఉన్న నేతగా మోడీ నిలిచారు. కొన్నాళ్ల క్రితమే అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రభుత్వాధినేతగా మోడీ రికార్డు సృష్టించారు. . ఇప్పుడు అత్యధిక కాలం పదవిలో ఉన్న ఎన్నికైన ప్రధానిగా కొత్త రికార్డును తన పేరున లిఖించుకున్నారు. కాంగ్రెసేతర ప్రధానుల రికార్డులన్నీ తన రెండో టర్మ్‌లోనే బద్దలు కొట్టిన మోడీ.. గతేడాది కాంగ్రెస్ ప్రధానుల రికార్డులు బద్దలు కొట్టే పని మొదలు పెట్టారు. మునుపటి ఏడాది ప్రధానిగా ఇందిర రికార్డు బ్రేక్ చేసిన మోడీ.. ఇప్పుడు నవ భారత నిర్మాత నెహ్రూ రికార్డును అధిగమించారు. నరేంద్ర మోడీ 2014 మే లో తొలిసారి, ఆ తర్వాత వరుస విజయాలతో నేరుగా ప్రజామోదం పొందారు. మోడీ సాధించిన ఈ ఘనతకు ఆయన నాయకత్వ పటిమ, దేశవ్యాప్తంగా ఆయనకు ఉన్న తిరుగులేని ప్రజాదరణెళి ప్రధాన కారణంగా చూడాలి. మోడీ హయాంలో దేశం దశాబ్దాల నాటి సంకీర్ణ రాజకీయాల అస్థిరత నుంచి బయటపడి పటిష్ఠమైన రాజకీయ సుస్థిరత వైపు అడుగులు వేసింది. ఈ సుస్థిరత వల్లే జీఎస్టీ లాంటి క్లిష్టమైన పన్ను సంస్కరణలు, డిజిటల్ ఇండియా విప్లవం, బ్యాంకింగ్ రంగ ప్రక్షాళన వంటి సంచలన నిర్ణయాలు సాధ్యమయ్యాయి. జాతీయ భద్రత విషయంలో రాజీలేని వైఖరిని ప్రదర్శిస్తూ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చరిత్రాత్మక నిర్ణయాలతో దేశ అంతర్గత రాజకీయ స్వరూపాన్ని మోడీ మార్చివేశారు. ఇపుడు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి 2014 మే 21 వరకు ఆ పదవిలో కొనసాగారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు 13 సంవత్సరాలకు పైగా గుజరాత్ రాష్ట్రానికి నాయకత్వం వహించారు. 2014 మే 26న భారతదేశ 14వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో లోక్‌సభలో పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా నరేంద్ర మోడీ నిలిచారు. ఆ తర్వాత, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తి చేసి, వరుసగా మూడోసారి తిరిగి ప్రధానమంత్రి అయిన తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా ఆయన చరిత్ర సృష్టించారు. 2014లో ఎన్డీఏ కూటమి ద్వారా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నరేంద్రమోడీ.. 2019 ఎన్నికల్లో బీజేపీ భారీగా సీట్లు సాధించడంతో సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ మెజారిటీకి అల్లంత దూరంలో ఆగిపోయింది. దీంతో మిత్ర పక్షాల అవసరం పడింది. చంద్రబాబు, నితీష్ కుమార్ సహకారంతో కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వం ఎలా ఏర్పాటైనా.. ప్రభుత్వాధినేతగా మోడీ పేరు కాకుండా మరో ప్రత్యామ్నాయం గురించి ఎవరూ ఆలోచించకపోవడం.. ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనంగా చూడాలి. మోడీ నెహ్రూ రికార్డును అధిగమించిన ఈ తరుణంలో.. నాటి నేటి పరిస్థితుల్ని బేరీజు వేస్తే.. చాలా తేడా కనిపిస్తోంది. దేశ జనాభా దగ్గర్నుంచీ రాజకీయ చైతన్యం వరకు ఎంతో మార్పొచ్చింది. అప్పట్లో నెహ్రూ ఎదుర్కొన్న సవాళ్లకు.. ఇప్పుడు మోడీ చూస్తున్న సమస్యలకు పొంతనే లేదు. అత్యంత తీవ్రమైన రాజకీయ పోటీ, ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం ఉన్న తరుణంలో మోడీ సమర్థ నేతగా ఎదిగారు. గుజరాత్ సీఎంగా వరుసగా మూడుసార్లు గెలిచారు. 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏను ఓడించి బీజేపీకి స్పష్టమైన మెజారిటీ తెచ్చిపెట్టారు. అభివృద్ధి మంత్రం, హిందుత్వ సాంస్కృతిక జాతీయవాదంతో మోడీ దేశ రాజకీయాలను మార్చేశారు. ప్రస్తుతం మోడీకి కూడా కొన్ని సవాళ్లున్నాయి. రాజకీయ సవాళ్లతో పాటు ప్రధానిగా.. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం తీవ్రంగా ఉంది. పశ్చిమాసియా యుద్ధంతో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి.  దేశంలో రాజకీయ పునరేకీకరణ సాధ్యం చేసిన మోడీ.. ప్రధానిగానూ.. తనకంటే ముందు పని చేసిన వారి వేసిన బాటను మరింత పటిష్ఠం చేసుకుంటూ వస్తున్నారు. ఎలాంటి పరిస్థితులైనా దేశమే ముందు అని చెబుతున్నారు. ముఖ్యంగా విదేశాంగ విధానం, దౌత్యం విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

# గుజరాత్ మోడల్‌తో దూసుకు వచ్చిని మోడీ

### దేశ ప్రజల ఆలోచనలపై గురిపెట్టిన గుజరాత్ మోడల్

### వరుసగా ఆరు సాధారణ ఎన్నికల్లో ఘన విజయం

### మూడుసార్లు గుజరాత్ సిఎంగా..మరో మూడు సార్లు ప్రధానిగా రికార్డు


న్యూఢిల్లీ,జూన్10 : ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజల్ని మెప్పిస్తేనే అధికార పీఠం దక్కుతుంది. ఒక్కసారి పవర్లోకి రావడమే గొప్ప అనుకుంటున్న తరుణంలో.. దశాబ్దాల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగటం, అందులోనూ సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా ఉండటం చిన్న విషయం కానే కాదు. అందులోనూ విభిన్న రాజకీయ పరిస్థితులు, సవాళ్ల మధ్య కూడా విజయపథంలో కొనసాగాలంటే.. ఆ నేతకు ఏవో ప్రత్యేక లక్షణాలు కచ్చితంగా ఉండాలి. ఆ లక్షణాలే మోడీని సుదీర్ఘకాలం కొనసాగుతున్న ఎన్నికైన ప్రధానిగా చేసాయి. అసలు మోడీ అధికార ప్రస్థానమే చాలా వింతగా మొదలైంది. ఆ తర్వాత కూడా ప్రతి మలుపులోనూ ప్రత్యర్థుల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తూ.. మోడీ అధికారంలో కొనసాగుతూ వచ్చారు. నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. వరుసగా ఆరు ఎన్నికల్లో అంటే మూడు సార్లు అసెంబ్లీ, మూడు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో.. ఒక పార్టీని విజయ తీరాలకు చేర్చిన ఘనత కూడా ఆయనకే దక్కింది. ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పనిచేసిన అనుభవంతో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అరుదైన నాయకుడిగా కూడా మోడీ గుర్తింపు పొందారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల్ని ప్రజలు చూసే కోణం కూడా మారింది. అవినీతిని, అరాచకత్వాన్ని, కుటుంబ పాలనను, పైరవీ రాజ్‌ను, బుజ్జగింపు రాజకీయాలకు.. బలమైన ప్రత్యామ్నాయం కావాలనే ఆలోచన మోడీ రేకెత్తించలిగారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు.. అభివృద్ధి రాజకీయాలకు మధ్య బ్యాలెన్స్ తీసుకు రాగలిగారు. మోడీ బ్రాండ్ మేనేజ్ మెంట్ లోనే సక్సెస్ సీక్రెట్ ఉందంటున్నారు విశ్లేషకులు. గుజరాత్ సీఎం అయినప్పట్నుంచీ ఇప్పటిదాకా.. ప్రతి ఐదేళ్లకు మోడీ తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటున్నారు. గుజరాత్ సీఎం అయ్యేనాటికి మోడీకి అసలు ఇమేజే లేదు. ఆయన కేవలం ఆరెస్సెస్ ప్రచారక్ మాత్రమే. కానీ 2002లో హిందూ హృదయ సామ్రాట్ అయ్యారు. దీంతో ఆరెస్సెస్ ప్రచారక్ అనే స్థాయి దాటేసి.. చాలా పెద్ద హిందుత్వ వాదిగా అవతరించారు. మళ్లీ 2007 వచ్చేసరికి మోడీ గుజరాత్ ను అభివృద్ధి చేసిన సమర్థ పాలకుడిగా బ్రాండ్ సృష్టించారు. ఈ బ్రాండే మరింత పెరిగి గుజరాత్ మోడల్ గా దేశమంతా ప్రచారమైంది. ఈ గుజరాత్ మోడల్ ప్రభావం ఎంతగా ఉందంటే.. అభివృద్ధికి గుజరాత్ ను పర్యాయపదంగా మార్చిన మోడీ ప్రధాని అయితే.. దేశం కూడా కచ్చితంగా మారుతుందని మెజార్టీ ప్రజలు నమ్మారు. అదే మోడీ 2019 ఎన్నికల నాటికి.. దేశాన్ని గర్వపడేలా చేసిన నేతగా రూపాంతరం చెందారు. తర్వాత 2024 ఎన్నికల సమయంలో రాముడ్ని అయోధ్యకు తెచ్చిన నేతగా బ్రాండ్ సృష్టించుకున్నారు. ఇలా ప్రతి దశలోనూ విపక్షం పోటీ ఇవ్వలేని స్థాయిలో బ్రాండ్ బిల్డింగ్ చేసుకుంటూ విజయప్రస్థానం కొనసాగిస్తున్నారు మోడీ. రాజకీయ అవసరాలకు తగ్గట్టుగా మోడీ సరికొత్త బ్రాండ్ ఇమేజ్ ను సృష్టించుకుంటూ వచ్చారు. హిందూ హృదయ సామ్రాట్ అనేది గుజరాత్ వరకు సరిపోయింది. దేశ రాజకీయాలపై ఫోకస్ పెట్టగానే.. దేశాన్ని మార్చగల నేతగా అవతరించారు. క్రమంగా వికాస్ పురుష్ గా, విశ్వగురువుగా తనను తాను ప్రొజెక్ట్ చేసుకున్నారు. ఈ దృక్పథం కార్పొరేట్లను కూడా మెప్పించింది. సుస్థిర సమగ్ర అభివృద్ధి, పెట్టుబడులకు రెడ్ కార్పెట్, అవినీతికి చెక్ లాంటివి అందరికీ నచ్చాయి. అసలు మోడీ రాజకీయం చేసే తీరే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఒక్కసారి అనుకున్నారంటే.. ఆరు నూరైనా ఆ పనైందాకా నిద్రపోరు మోడీ. అలాగే మోడీ పొలిటికల్ డిక్షనరీలో అసాధ్యం అనే పదానికి చోటులేదు. ఎంత కష్టమైనా పడి అనుకున్నది సాధించాలనే తపనతో పనిచేస్తారు. మోడీ రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. సాధారణ రాజకీయ నేతలు సంకోచించే నిర్ణయాలను కూడా ఆయన అలవోకగా తీసుకుంటారు. ఆ లక్షణాన్ని తన బలంగా చెప్పుకుంటారు మోడీ. దేశంలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వస్తుందనే విషయం కూడా ఎవ్వరి ఊహకూ అందని విషయం. దాన్ని ఒక్కసారి కాదు.. ఏకంగా రెండుసార్లు సాధ్యం చేశారు మోడీ. అంతేకాదు వరుసగా మూడోసారి కూడా మిత్రుల మద్దతుతో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు.

# చారిత్రక మైలురాయిని అధిగమించిన మోడీ

### భారతీయుల ఆకాంక్షలకు ప్రతీక మోడీ


### ఎక్స్ వేదికగా రాంచంద్రారవు అభినందనలు

హైదరాబాద్,జూన్10 : ఎన్నికైన ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం సేవలందించిన నరేంద్ర మోదీ ఒక చరిత్రాత్మక మైలురాయి అధిగమించారని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఆయన 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్నారు. 4,399 రోజులు.. భారతీయ చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిన చరిత్రాత్మక రోజులని చెప్పారు. గరీబ్ కల్యాణ్ నుంచి మహిళా సాధికారత వరకు.. రైతుల గౌరవం నుంచి యువతకు అవకాశాల సృష్టి వరకు.. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు.. ఆర్థిక వ్యవస్థ ఫార్మలైజేషన్ నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం వరకు.. ప్రతి రంగంలోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు, బలమైన జాతీయ భద్రతా విధానం, నక్సలిజం క్షీణత, ఈశాన్య భారతంలో శాంతి, అభివృద్ధి, బలమైన సరిహద్దులు, విస్తృతమైన సామాజిక భద్రతా వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన ఆధునికీకరణ, భారత స్టార్టప్ సంస్కృతి ఎదుగుదల.. ఇవన్నీ జాతీయ పునరుజ్జీవనానికి కొత్త యుగాన్ని సూచిస్తున్నాయని ఎక్స్‌లో పోస్టు చేశారు.



# సత్యానికి ఓటమి తాత్కాలికమే !

తిరుమల : సత్యానికి తాత్కాలిక ఓటమి ఉంటుంది. అయితే శాశ్వత కీర్తిని మాత్రం పొందుతుంది. మన పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు ఇదే చెబుతున్నాయి. సత్యం మరచిన వారు సమాజంలో అరచకాలకు పాల్పడతారు. సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లీ ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు  పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింప బడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవానున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి. అప్పుడే మనిషి సుఖశాంతులతో జీవించగలడు.



ఆధ్యాత్మికం

# ప్రాణం కంటే వేగం ముఖ్యం కాదు...

**• హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరిద్దాం - సురక్షితంగా ఇంటికి చేరుకుందాం • యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం అందరి బాధ్యత • పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రాణం కంటే వేగం ముఖ్యం కాదని వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు, రోడ్డు సేఫ్టీ, హెల్మెట్ వినియోగం,సీట్‌బెల్ట్ ధరించడం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, గురువుల పట్ల భక్తి కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రస్తుతం మాదకద్రవ్యాల వ్యసనం యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, డ్రగ్స్‌కు అలవాటు పడిన పిల్లల్లో ప్రవర్తనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని తెలిపారు.ఇంట్లో వస్తువులు ధ్వంసం చేయడం, తల్లిదండ్రులను బెదిరించడం, అవసరం లేని డిమాండ్లు చేయడం, మానసిక ఒత్తిడికి గురిచేయడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. అటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, పోలీసులు అవసరమైన కౌన్సెలింగ్ అందించడమే కాకుండా వైద్య నిపుణులు,



మనోవైద్యుల సహాయంతో పిల్లలను సరైన మార్గంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.డ్రగ్స్ బారిన పడిన యువతలో కనిపించే లక్షణాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నిపుణులు ఇప్పటికే అవగాహన కల్పించారని పేర్కొంటూ,అలాంటి సంకేతాలు గమనించిన వెంటనే తల్లిదండ్రులు స్పందించాలని కోరారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి,ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విస్తృత చర్యలు చేపడుతోందని తెలిపారు.యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని డీసీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్వేత,ఆరోగ్య శాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, నీటిపారుదల శాఖ అధికారులు,విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియాలో ప్రత్యేక వార్డు సభలు

**నల్గొండ ప్రతినిధి జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లిలిలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో 4, 5, 9 వార్డుల ప్రత్యేక వార్డు సభలు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వార్డుల ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ జూట్, గుడ్డ సంచుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని వివరించారు. హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ పలు ప్రజా సమస్యలపై సూచనలు చేశారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ కె. సైదులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ -- 2026 నిబంధనలను ప్రజలకు వివరించారు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తడి, పొడి, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా వేరు చేయాలని సూచించారు. కొత్తగా భవనాలు నిర్మించే వారు వర్షపు నీటి సంరక్షణ కోసం తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ స్వచ్ఛ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రత్యేక వార్డు సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకోగా, వార్డు ప్రజల నుంచి పలు ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ సలహాదారు కడమంచి శీను, 5వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు నాయక్, కో-ఆప్షన్ సభ్యురాలు చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎండీ మజార్





మొయినుద్దీన్, ఎండీ రషీద్, హాలియా పట్టణ ఎస్ఐ, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల ఆర్‌పీలు, మహిళలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేయర్ హైబ్రిడ్ సీడ్స్ మేల్ ఫిమేల్, ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూర్, గ్రామంలో బేయర్, బయోసెన్స్, ప్రైవేట్ లిమిటెడ్ వారి, హైబ్రిడ్ 716 వరి వంగడంలో, అత్యధిక దిగుబడి సాధించిన సిపెల్లి వేణుగోపాల చారి, బండి గట్టయ్య, లను, బేయర్ కంపెనీ సూపర్వైజర్, తోకల నరసింహారెడ్డి, ఆర్గనైజర్ కూరాకుల పోశాలు ఆధ్వర్యంలో, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, మానకొండూరు ఎక్స్ వైస్ ఎంపీపీ, గోపి మధుసూదన్ రెడ్డి, పచ్చునూరు గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్, ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ తోకల నరసింహారెడ్డి మాట్లాడుతూ, పచ్చునూరు గ్రామంలో, 120 ఎకరాలకు పైగా సెవెన్ వన్ సిక్స్ హైబ్రి రకం ఇచ్చామని, 100 మంది రైతులకు పైగా 10 నుంచి 13 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని సి పెల్లి , వేణుగోపాల చారి, బండి గట్టయ్యలకు, 14 గురించి 15 క్వింటాళ్ల వరకు అధిక దిగుబడి వచ్చిందని, తెలియజేశారు,ఈ సందర్భంగా రైతు సిపెల్లి వేణుగోపాల చారి, మాట్లాడుతూ, తనకు ఉన్న రెండెకరాలలో, బేయర్ సీడ్ మేల్ ఫిమేల్, వరి సాగు చేశానని, కంపెనీ వారు చెప్పిన విధంగా, పనులు చేశామని, కష్టానికి ఫలితంగా, అధిక దిగుబడి, ఎకరాకు, రెండు లక్షల రూపాయల వరకు, రావడం సంతోషాన్ని ఇచ్చిందని, ఈ సందర్భంగా రైతు ఆనందం వ్యక్తం చేశారు, మరో రైతు బండి గట్టయ్య మాట్లాడుతూ, ఎకరాకు రెండు లక్షల దాటడం, చేసిన కష్టానికి ఫలితం దక్కింది అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ పార్నందికేశవ్ , ఎక్స్ వైస్ ఎంపీపీగోపు



మధుసూదన్ రెడ్డి, రైతులు శ్రద్ధతో, కష్టపడి, అధిక దిగుబడి సాధించి, గ్రామ ఆదర్శ రైతులగా నిలవడం సంతోషకరమైన విషయమని రైతులను కొనియాడారు ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు, పిట్టల మల్లేశం,కల్వల రవి, పూసాల సతీష్, బేయర్ సూపర్వైజర్, తోకల నరసింహారెడ్డి, ఆర్గనైజర్ కూరాకుల పోషాలు, రైతులు గోపురాంరెడ్డి, కోమల్ల మదనయ్య గోపు మహిపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత: మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, భారత్ జిల్లా యువజన అధికారి జి. తిరుపతి రెడ్డి కలిసి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.తెలంగాణ గాంధీ స్మారక నిధి, హైదరాబాద్, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ నైప్ , నిఫా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుతం మానవ జీవనం ప్రకృతికి విరుద్ధంగా సాగుతోందని, చెట్ల నరికివేత, అడవుల అంతరించిపోవడం వల్ల భూతాపం పెరిగి తీవ్రమైన ఎండలు, వేడి కారణంగా జీవరాశులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ చూపకపోతే భవిష్యత్తులో ఆక్సిజన్ కోసం కూడా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. యువత సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.అనంతరం మేయర్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షుడు,కె. యాదవరాజు, జి. రాజశేఖర్, గొల్లె తిరుపతి, యువ నాయకుడు గాండ్ల నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ డివిజన్‌లో నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఫిట్ ఇండియా" నినాదం స్ఫూర్తితో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు.ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ , మున్సిపల్ సిబ్బంది, వాకర్స్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది బూత్ స్థాయి ప్రతినిధులు

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**







**నల్గొండ ప్రతినిధి జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో శాసనసభ్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు , శాసన మండలి సభ్యులు , నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు , రంగారెడ్డి జిల్లా మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ స్థాయి ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయి ప్రతినిధులు పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తారని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లోని పొరపాట్ల సవరణ, అనర్హ ఓట్ల తొలగింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ ధర్నా



**నల్గొండ ప్రతినిధి జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ గడియారం సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే ఎరువుల ధరల పెరుగుదలను నియంత్రించి, యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరుతూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ ధర్నాలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పబ్బు వీరస్వామి, గురజా రామచంద్రం, బుచ్చిరెడ్డి అంజాచారి, టి. వెంకటేశ్వర్లు, బొలుగూరి నరసింహ, రామలింగయ్య, ప్రజానాట్య మండలి కళాకారులు జగన్, పాండురంగారావు, జిల్లా సమితి సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో సీసీ రోడ్డు శంకుస్థాపన



**మధిర ప్రతినిధి జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు.మధిర మున్సిపాలిటీలోని ఇల్లందులపాడు స్మశాన వాటిక వెళ్లడాని రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నగర అభివృద్ధి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగా, బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,నాణ్యమైన రోడ్లు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం ద్వారా ఇల్లందులపాడు గ్రామం వాసుల చిరకాల సమస్య తీరుతుందని,రాకపోకలకు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్,మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనెటిక్ ఇజ్రాయిల్ పాల్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మిరియాల వెంకటరమణ గుప్తా,రంగ శీను,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, సుధాకర్, ఇల్లందులపాడు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఇందిరమ్మ కాలనీ నిర్మాణం ఎప్పుడు?

**- రాష్ట్ర మంతట ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం - మధిర మున్సిపాలిటీలో ఎప్పుడు ప్రారంభం - సొంతింటి కల నెరవేరేది ఎప్పుడు**



**మధిర ప్రతినిధి, జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** 2004లో కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి సిపిఎం శాసనసభ్యులు కట్ట వెంకన్న నర్సయ్య చేతుల మీదుగా 620 మంది పంపిణీ జరిగిన విషయం తెలిసిందే కదా చిరు వ్యాపారులు, పేద మధ్యతరగతి కుటుంబాలకు 50 గజాల చొప్పున స్థలాన్ని ఇచ్చి సుమారుగా 20 సంవత్సరాలు పూర్తి అవుతున్న రోడ్ల నిర్మాణం జరగడం లేదు? ఆలస్యం ఎందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు జరిగిన మధిర మున్సిపాలిటీలో ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలేమిటి పేద మధ్యతరగతి కుటుంబాల సొంత ఇంటి కల నెర వేరేది ఎప్పుడు మధిరలో ఇంటి అద్దెల ప్రభావం పేద మధ్యతరగతి కుటుంబాలపై భారంగా మారింది. పట్టాలు పొందిన వారు మధిర తాసిల్దార్ని ని కలవాలా? నిర్మాణం కోసం మున్సిపల్ కమిషనర్ ని కలవాల? మధిర గృహ నిర్మాణ శాఖ అధికారులు కలవాలా? అయోమయంలో ఉన్న పేదవారికి అండగా నేర్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మధిర మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఆశపడ్డ ప్రజల కోరిక ఇందిరమ్మ కాలనీ త్వరిత గతిన నిర్మాణం జరిగి ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, తాగునీరు కరెంటు, ప్రైమరీ స్కూలు, కమ్యూనిటీ హాల్ లాంటి సౌకర్యాలతో త్వరితగతిన అందించాలని చిరు వ్యాపారులు, పేదవారు, మధ్య తరగతి కుటుంబాల వారు కోరుకుంటున్నారు.

# సామాన్యులపై భారం వేసేందుకే వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు

**● దేశాన్ని అప్పుల పాలు చేసి కార్పోరేట్, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ● సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం వేసి ఎందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని దేశం అప్పుల ఊబిలోకి కోరుకుపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపిడివో కార్యాలయం చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్ళేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల, సిపిఐ నేతల మధ్య తోపులాట జరగగా పలువురు నాయకుల చెక్కలు చనిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని, విచ్చల విడిగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతుందని, ధరలు పెరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణలపై ఆ ప్రభావం పడుతుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి దేశానికి 55 55 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉంటే 12 సంవత్సరాలలో దానికి నాలుగింతలు పెరిగి దాదాపుగా 214 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన మోడీ ప్రభుత్వం ప్రజలపై అడ్డగోలుగా పన్నుల భారం వేస్తుందని, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం



ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తాదని కళలు కంటున్న బీజేపీ 12 ఏళ్లలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు డబుల్ చేసిందని, ఇంకా పేరుతాయని సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచిందని, 75రూపాయలు ఉన్నత కిలో నూనె నేడు 165 రూపాయలు ఉందని, కంది, పెసర, శనిగ పప్పులు, నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతీ వస్తువు ధర పెంచడంతో పేదల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీ లకు దోచిపెడుతుందని, పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేస్తూ అనేక రాయితీలు ఇస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు, రాయితీలు ఇవ్వాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారి చెందిన పూనుకోవద్దు అని, కూలీల పొట్టలు కొడుతుందని, 60 శాతం కేంద్రం 40శాతం రాష్ట్రాలు ఆ పథకానికి నిధులు ఇవ్వాలని చెప్పడం దారుణమని, రాష్ట్రాల వాటా ధనాన్ని పెంచి రాష్ట్రాలపై భారం వేస్తుందని, హక్కులను హరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ధరల పెరుగలపై సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా





ఆందోళనలు నిర్వహిస్తూ, దేశ వ్యాప్తంగా ఆగస్టు లో యాత్రలు చేస్తున్నామని, సెప్టెంబర్ లో ఛలో డిల్లీ కార్యక్రమం పిలుపునిచ్చామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, టేకుమల్ల సమ్మయ్య, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు గోవిందుల రవి, బండ రాజిరెడ్డి, చొక్కల్ల శ్రీశైలం, గజ్జి ఆయిలయ్య, ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, లంకదాసరి కల్యాణ్, పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టె అంజలి, నలువాల సదానందం, అందె చిన్న స్వామి, బోయిని వల్లభాయ్ పటేల్, చాడ శ్రీధర్ రెడ్డి, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, మచ్చ రమేష్, బామండ్ల పెల్లి యుగేందర్, ఇజ్జగిరి రామ్ గోపాల్, మాదారపు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలను నియంత్రించడంలో బిజెపి మోడీ సర్కార్ విఫలం...

**● అధిక ధరలను నియంత్రించకుంటే ఆందోళనలు ఉదృతం చేస్తాం ● సిపిఐ జిల్లా కార్యదర్శ తాండ్ర సదానందం**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశంలో నిత్యవసర ధరల నియంత్రణలో బిజెపి మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రాబోయే రోజుల్లో ధరల నియంత్రణ చేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారిందనీ, వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు పప్పులు నూనెలు కూరగాయల వంటి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయనీ, అచ్చేదిన్ వస్తాయని చెప్పి సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు జేబులకు చిల్లులు పెడుతున్నారనీ, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయతీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆదాయాలు పెరగడం లేదు కానీ ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయనీ, దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందనీ, ధరల పెరుగుదలతో సామాన్యుడిని లూటీ చేస్తునా బిజెపి పాలన నశించాలనీ ,అడ్డు అదుపు లేని ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలే కారణ మని అన్నారు. ధరల పెరుగుదలలో అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయనీ, ఇల్లు గడవడమే భారంగా మారి భవిష్యత్ మరింత అంధకారం అవుతుందని అన్నారు 2014లో పెట్రోల్ ధర 72 రూపాయలు ఉంటే ఇటీవల ధరలు పెరిగి ప్రస్తుతం 111, డిజిల్ ధర చాలా తక్కువగా లీటర్కు 55 ఉండేది కానీ ఇప్పుడు 103 రూపాయలకు చేరుకుందనీ, 2014లో గ్యాస్ ధర 450 ఉంటే ఇప్పుడు 1120 కి , వాణిజ్య సిలిండర్ 1600 ఉంటే ప్రస్తుతం దాని రేటు ?3,367 రూపాయలు అయిందనీ, వంటనూనె అవసరాల కోసం ఎక్కువగా ఇతర దేశాలు మలేషియా ఇండోనేషియా వంటి దేశాల దిగమతులపై ఆధారపడుతున్నాం 2014లో కేజీ ఆయిలు 90 రూపాయల లోపు ఉన్న సన్ఫవర్ ఆయిల్ కోవిడ్ సమయంలో మరింత అంతర్జాతీయ సరఫరా సమస్యల వల్ల 200 కు వెళ్ళింది ప్రస్తుతం 2026 లో మార్కెట్ కాస్త స్థిరపడి బ్రాండ్ ను బట్టి 160 రూపాయలు మధ్య కొనసాగుతా ఉన్నాయనీ, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ వాడే కందిపప్పు ధరల్లో గత పదేళ్లలో భారీ మార్పు వచ్చింది 2014లో 75 లోపు ఉన్న కందిపప్పు ఇప్పుడు డబుల్ ధరలు 165 వరకు పలుకుతుంది ఇప్పటికైనా అధిక ధరలను నియంత్రించకపోతే రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్కు వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కేంద్ర





ప్రభుత్వాన్నీ హెచ్చరించారు .అనంతరం అధిక ధరలను నియంత్రించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి గోశిక మోహన్, కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కన్నం లక్ష్మీనారాయణ, మడికొండ ఓదెమ్మ, తాళ్లపల్లి లక్ష్మణ్, కౌన్సిల్ సభ్యులు అసల రమా, కందుకూరి రాజారత్నం, అంజి, మాటాడి శంకర్, ఆరెపల్లి మానస్ కుమార్, కల్లేపల్లి నవీన్ కుమార్, శనిగరపు చంద్రశేఖర్, తిరుమల, అజ్మీర్ కరీం, యజరాజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులచే గేయాలు ఆలపించారు.

## హాలియాలో "అరైవ్ అలైవ్" రహదారి భద్రత అవగాహన కార్యక్రమం



**నల్గొండ ప్రతినిధి, జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** హాలియా పట్టణంలోని 9వ వార్డులో నేడు "అరైవ్ అలైవ్" రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం యొక్క ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరంపై హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అవగాహన కల్పించారు. అలాగే నేరాల నివారణ, నేరాల ఛేదన మరియు ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వీధి, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, రాజా రమేష్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదు

**మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం..**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా ఐటి మినిస్టర్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట చంద్రయ్య, సూర సమ్మయ్య మాట్లాడుతూ, బహుజనవాదం ముసుగులో నియోజకవర్గ ప్రజలమధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీధర్ బాబుకు ఆయన సోదరుడు శీనుబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అంతటి వ్యక్తిపై వ్యక్తిగతంగా మాట్లాడటం తగదని హెచ్చరించారు. నిలువెల్ల ఉన్మాధం నింపుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పుట్టమధు, బాల్క సుమన్ జైలుకు వెళ్ళడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రానికి ఐటి కంపెనీలతో పాటు రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతున్న శ్రీధర్ బాబుపై మరోసారి అసత్య వ్యక్తిగగ వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి గంట వేంకటరమణరెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, మోత్కూరి అవినాష్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమాజ సేవకుడు మాగి ముఖేష్ జన్మదిన వేడుకలు





**మధిర ప్రతినిధి జూన్ 10(ది క్రైమ్ న్యూస్):** నియోజకవర్గ బోనకల్ శాంతి నిలయంలో బుధవారం నాడు అక్కడ నివసిస్తున్న దివ్యాంగుల మధ్య మాగి ఫౌండేషన్ ఫౌండర్ మాగి ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాగి ముఖేష్ కుటుంబ సభ్యులు దివ్యాంగులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. శాంతి నిలయం నిర్వాహకులు మాగి ముఖేష్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ సెక్రటరీ మాగి ప్రశాంతి, మాగి ఫౌండేషన్ సభ్యులు మాగి యశ్వంత్, జిల్లా వాణి మండల రిపోర్టర్ జగదీష్,ప్రజా వేదిక మండల రిపోర్టర్ తెల్లబోయిన సుమన్, కొమ్మినేని భాస్కర్, వైయస్సార్సీపి బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేష్, రమేష్ సహకరించిన మిత్రులు కూరపాటి సురేష్, సర్దార్, తాళ్లూరి సురేష్, గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, కొండ గోపి, మర్రి కరణం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందేల్లి మహిపాల్ అన్న జన్మదిన వేడుకలు

**సివిల్ హాస్పిటల్‌లో అన్నదానం, ఆయుష్ కేంద్రంలో రక్తదాన శిబిరం**



**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఓలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నందేల్లి మహిపాల్ జన్మదిన వేడుకలు కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. నందేల్లి మహిపాల్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఆయన అభిమానులు, క్రీడాకారులు ఈ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు, మరియు పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ అన్నదానానికి రోగుల బంధువుల నుండి మంచి స్పందన లభించింది. సమాజంలో ఆకలితో ఉన్న పేదవారికి అన్నం పెట్టడమే మహిపాల్‌కు ఇచ్చే నిజమైన జన్మదిన కానుక అని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమం తదనంతరం స్థానిక ఆయుష్ బ్లడ్ సెంటర్‌లో నాందేల్లి మహిపాల్ యువసేన ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నందేల్లి మహిపాల్‌పై ఉన్న అభిమానంతో దాదాపు (30) మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు ఆపదలో ఉన్న బాధితులను కాపాడేందుకు యువత ఇలా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు కరీంనగర్ జిల్లాలో క్రీడారంగ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే నందేల్లి మహిపాల్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల పాటు చల్లగా జీవించాలని ఆ భగవంతుడిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నట్లు అభిమానులు తెలిపారు కార్యక్రమంలో మహిపాల్ అన్న యువసేన అధ్యక్షులు పెరుమాండ్ల అభిషేక్, చెల్లుజు హరికృష్ణ, ఉప్పు రాజశేఖర్, సుధీర్ రెడ్డి,బెజగం మధు,రాచకొండ నరేష్, అనూప్,కస రాజు,రాకేష్, మధు, హరీష్, నాగరాజు,అరుణ్, స్థానిక క్రీడాకారులు మరియు మహిపాల్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో మానకొండూరు శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అంజన్ కుమార్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ, జెడ్పీటీసీ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన డాక్టర్ కవ్వంపెల్లి రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేశారు. యువజన కాంగ్రెస్‌కు అండగా ఉంటూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన సారథ్యంలో గతంలో చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు పోరాటాలను కొనియాడారు. ఎస్సీ సెల్ బలోపేతానికి, కొత్త నాయకత్వాన్ని తయారు చేయడంలో ఆయన చూపుతున్న చొరవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ మహిళా నగర అధ్యక్షురాలు వెన్నం రజిత యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్, కరీంనగర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫాహద్, గుర్రం వాసు, మహమ్మద్ ఇమ్రాన్, వసీం, మహేష్, ఇమ్రాన్ ఘని, శ్రీకాంత్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిలేష్ గౌడ్, బండి శరణ్య,ఆశీష్ రెడ్డి, మనోహర్, కుమార్, ఇతర కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి కరింనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ బుధవారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2009లో ఏర్పడిన తెలంగాణా జేఏసిలో కీలకంగా పనిచేసి, 2010లో తెలంగాణా తల్లి విగ్రహ ఏర్పాటులో కోదండరాం సారుతో కలిసి కరుణాకర్ ముఖ్యభూమిక పోషించారని గుర్తు చేశారు. కరుణాకర్ ఉధ్యమ నేపధ్యాన్ని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించినట్లు సతీష్ వివరించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సతీష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన సంఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి, తక్షణ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి

- సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్, అనుబంధ ప్రజా సంఘాలు ఆందోళన




**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై ఓ ప్రబుద్ధుడు అత్యాచారం చేసి బిల్డింగ్ పైనుంచి తోసివేసిన ఘటన పై బుధవారం రాపర్తి నగర్ బోర్డు వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, మరియు పార్టీ అనుబంధ సంఘాలు( పి డి ఎస్ యు, పి వై ఎల్, టి యు సి ఐ, పి ఓ డబ్ల్యు ) ఆధ్వర్యంలో అత్యాచారం చేసిన నిందితుడు గౌస్ పాషా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది ఇట్టి సంఘటనపై తక్షణమే పోలీసు అధికారులు కలగజేసుకొని సమగ్ర విచారణ చేయాలని వారు కోరారు. బాలికలు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని నిర్భయ చట్టం లాంటి చట్టాలు ఉన్నా కూడా ప్రభుత్వా వాటిని సక్రమంగా అమలు చేయకపోవడం వలన ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉన్నాయని వారు అన్నారు.కాబట్టి ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం.అందుకే ఈ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు సమాజానికి మాయని మచ్చలాంటివని వారు అన్నారు నిందితులను అధికార పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నందున ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా వెంటనే పోలీస్ అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలకి ప్రభుత్వం నాణ్యమైన వైద్య సేవలు అందించాలి, మరియు వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి తక్షణమే శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఏరియా కార్యదర్శి కె. శ్రీనివాస్, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి భరత్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, మరియు నాయకులు కంకణాల శ్రీనివాస్, ఎండి సత్తార్మియా, ధరణి కృష్ణ, గొడ్డేటి అశోక్, హరిచంద్ర ప్రసాద్, మురళీకృష్ణ, వినయ్, శారద, సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిరాధార ఆరోపణలు

## మంత్రి శ్రీధర్ బాబుపై అమర్యాదగా మాట్లాడితే సహించం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా, అమర్యాదకరంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు సహించబోరని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్ హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లిలో చౌదరి గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన పుట్ట మధు తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. శ్రీధర్ బాబు గురించి మాట్లాడే అర్హత పుట్ట మధుకు లేదన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడిపై బురదజల్లడం ఆయన రాజకీయ బలహీనతకు నిదర్శనమని, ప్రజల మద్దతు కోల్పోయిన నాయకులు ఇప్పుడు ఆరోపణలతోనే వార్తల్లో నిలవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో ప్రజలు పలుమార్లు తిరస్కరించినప్పటికీ అదే అహంకార ధోరణితో వ్యవహరించడం పుట్ట మధు రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇకపై శ్రీధర్ బాబుపై వ్యక్తిగత దూషణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోబోమని, ప్రజల మధ్యనే గట్టి రాజకీయ సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పుట్ట మధు హద్దులు దాటి వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని చౌదరి గౌడ్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్, జూన్10(ది క్రైమ్ న్యూస్)** మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆదేశాల మేరకు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తిమ్మాపూర్ మండలం రేణికుంట శివారులోని మన ఫామ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో స్వయంగా ఆకుల నరసన్న కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా విశిష్ట సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. వైద్య వృత్తిలో కొనసాగుతూ అనేక మంది ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడిన ఆయన, అదే సేవా స్ఫూర్తితో ప్రస్తుతం కూడా కరీంనగర్, మానకొండూరు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రజాసేవలో ముందుండాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, సముద్రాల రమణారావు కొలిపాక కనకరాజు, మిడిదొడ్డి కపిల్ మాధవ్, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది కొండ పరశురాం గౌడ్, తడకపల్లి రవి, నీలం శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకుడు

## పార్టీలకతీతంగా పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్న వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** మాతంగి కాలనీకి చెందిన సింహరాజు శివకుమార్ గత నెల 30న ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. శివకుమార్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మానవత్వంతో ముందుకు వచ్చి వారి కుటుంబానికి అండగా నిలిచారు.శివకుమార్ పెద్దకర్మ సందర్భంగా మాతంగి కాలనీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యాల్ల హరీష్ రెడ్డి రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులు తమకు కష్టకాలంలో సహాయం చేసిన హరీష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం హరీష్ రెడ్డి ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ సందర్భంగా ముదిగొండలో ఎర్రజెండాలతో జరిగిన భారీ ర్యాలీ





**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** ముదిగొండ: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 25వ మహాసభ సందర్భంగా ముదిగొండలో ఎర్రజెండాలతో,కార్మికులు,శ్రామిక జనాలు బుధవారం కదం తొక్కారు. ఎర్రజెండాలు, ఎర్ర చొక్కాలు, టీ షర్ట్ లు, మహిళలు ఎర్రచీరలు ధరించి భారీ సంఖ్యలో ఎర్రజెండాలు చేతభూని ఉత్సాహంతో నినాదాలు చేస్తూ ప్రదర్శనలో ఉరకలెత్తారు. ఉద్యమ స్ఫూర్తిని చాటారు. ప్రదర్శనలో ఎర్రజెండాలు, ఎర్ర చొక్కాలు,మహిళలు ఎర్రచీరలు ఆకర్షణగా నిలిచాయి. ముదిగొండ వెంకటాపురం ఎరుపెక్కి ఎరుపుమయమైంది. ముదిగొండలో భూపోరాట అమరవీరుల స్తూపంకు నివాళులర్పించి ప్రారంభమైన ర్యాలీ వెంకటాపురం సభ ప్రాంగణం (రాయల కమలమ్మ ఫంక్షన్ హాల్) వరకు బుధవారం వేలాది మందితో, డప్పు వాయిద్యాలు, కోలాట బృందంచే సాంస్కృతిక ప్రదర్శన కొనసాగింది. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తో పాటు,రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకటరాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్,జిల్లా అధ్యక్ష కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు,యర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు,బండి రమేష్,ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి బండి పద్మ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు,వాసిరెడ్డి వరప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బట్టు పురుషోత్తం ప్రదర్శన అగ్రభాగన నిలిచి కొనసాగారు. తొలిత అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి వెంకట్ తోపాటు,రాష్ట్ర, జిల్లా నాయకులకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, నాయకులు మందరపు వెంకన్న, మంకెన దామోదర్, బట్టు రాజు, ఇరుకు నాగేశ్వరరావు, టీఎస్ కళ్యాణ్, మెట్టెల సతీష్, పఠాన్ దస్తగిరి, ఉప్పు భాస్కర్, కూరపాటి శ్రీనివాసరావు, ఐద్వా మండల అధ్యక్షకార్యదర్శి మందరపు పద్మావతి, కోలేటి అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఊటుకూరి గోపయ్య, పంద్రకొల రాంబాబు కందిమల్ల తిరుపతి, మేడా నారాయణ, మరికంటి వెంకన్న, యశోద్రపల్లి రవికుమార్, కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, సామినేని రామారావు, గ్రామ సర్పంచ్లు కట్టకూరి ఉపేందర్, కోలేటి వెంకటేశ్వర్లు, సామినేని రాంబాబు, మేకపోతుల భద్రమ్మ వెంకన్న, బాజా కవిత, చెరుకుపల్లి స్వాతి, ఉపసర్పంచులు యరకల ఉపేందర్, పరిటాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టు కుమారునికి చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయూత అందించిన టి.జె.ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వి ఫైవ్ కోఆర్డినేటర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ కే. వెంకటేశ్వర్లు ( కే. వి) కుమారునికి శస్త్ర చికిత్స కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా కమిటీ చేయూత అందించింది. కే. వి. కుమారునికి తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తి వెన్నుముక్కకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు బుధవారం ఖమ్మంలో జర్నలిస్టు కెవికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా వారు స్పందిస్తూ టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ బాధిత జర్నలిస్టు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహకారాన్ని ఇప్పటికే అనేకమందికి తమ యూనియన్ పక్షాన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నాయకులు కళ్యాణ్, జక్కుల వెంకటరమణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన లారీ డ్రైవర్ గౌస్‌ను కఠినంగా శిక్షించాలి

## ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై ఓ ప్రబుద్ధుడు అత్యాచారం చేసి బిల్డింగ్ పైనుంచి తోసివేసిన ఘటనలో సమగ్ర విచారణ చేసి లారీ డ్రైవర్ గౌస్ ను కఠినంగా శిక్షించాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ అనుబంధం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది అని తెలుస్తుంది. ఇట్టి సంఘటనపై తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు కలగజేసుకుని సమగ్ర విచారణ చేయాలని వారు కోరారు. బాలికలు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారి ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు సమాజానికి మాయని మచ్చ లాంటివని వారు అన్నారు. నిందితులను ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా పోలీస్ అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాలికకు మెరుగైన వైద్యం ప్రభుత్వ ఖర్చులతో అందించాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్జీ త్రీ ఏరియా ఇంజినీర్



**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ ఏరియా ఇంజినీర్ గా నియమితులైన ఎ.ఉదయ భాస్కర్ బుధవారం రామగుండం-త్రీ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్ కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు.వారు ఆర్.జి.ఓసిపి-వన్ ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులను నిర్వహిస్తు ఇటీవల జరిగిన బదిలీలలో రామగుండం-త్రీ ఏరియాకు ఏరియా ఇంజినీర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, బిల్డింగ్ పైనుంచి తోసేసిన లారీ డ్రైవర్ మొహమ్మద్ గౌస్ నీ వెంటనే అరెస్టు చేయాలి

## పి .ఓ. డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన డిమాండ్




**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ లో 12 సంవత్సరాల మైనర్ బాలికపై ఓ ప్రబుధుడు లారీ డ్రైవర్ అత్యాచార. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రగశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని మాట్లాడుతూ ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ ప్రాంతంలో ఈ దుర్ఘాడన జరగటం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమె అన్నారు. ఘటనపై తక్షణమే పోలీసులు ఉన్నతాధికారులు కలగజేసుకొని సమగ్ర విచారణ చేయాలని బాలికలు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయ వచ్చేళ్లకు లొంగకుండా పోలీస్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని, బాలికకు మెరుగైన వైద్యం ప్రభుత్వం ఖర్చులతో అందించి లారీ డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సరోజినీ డిమాండ్ చేశారు.

# ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు • మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో మంచినీటి సరఫరా, ఎలక్ట్రికల్ మరియు శానిటేషన్ సిబ్బందితో వార్డులోని సమస్యలపై ముఖముఖి చర్చిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మీ ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి వార్డులో వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వీదిదీపాలు, త్రాగునీరు, శానిటేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని ప్రతి కౌన్సిలర్ నెల రోజుల పాటు వార్డులో ఉదయం జరిగే మున్సిపల్ పనులను పరిశీలించాలని చైర్మన్ నూగిల్ల మల్లన్న కూడ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవసరమైతే నేను కూడ పాల్గొంటానని అప్పుడే మన పైన ప్రజలకు విశ్వాసం కలుగుతుందని అన్నారు. వార్డ్ కౌన్సిలర్ ఏదైనా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. వార్డులో డార్క్ స్పాట్ ఉన్న చోట వీధి దీపాలు అమర్చాలని అధికారులను కోరారు. ఈసందర్భంగా వార్డు కౌన్సిలర్లు వార్డులో అమృత్. 2 ద్వార నూతనంగా నల్ల కనెక్షన్లు ఇవ్వడం లేదని అమృత్. 2 పనులు నత్త నడకన సాగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అమృత్. 2 అధికారులను తీవ్రంగా మందలించి రెండు మూడు రోజుల్లో వార్డులో పనులు పూర్తి చేసి ఇంటిఇంటికి నల్ల నీరు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ అలీ,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది: మండల అధికారులు







**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్): –** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగిరి మండల తహసీల్దార్ పర్నంది సుమన్, రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్,ఎంపీఓ మూల సమ్మిరెడ్డి,అన్నారు. ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీరావు అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), వరదల నిర్వహణ మరియు భద్రత వంటి ఏడు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థులు తమ సమస్యలను గ్రామ సభల్లో తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వరదల నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలి. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. గ్రామ సభల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి హామీ పనులు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్య పనులను గుర్తించి వాటిని ప్రణాళికలో చేర్చుతున్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి గ్రామస్థుడు గ్రామ సభలకు హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు వంటి ఘటనలపై వెంటనే ఫిర్యాదు చేయాలని, షీ టీమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విధంగా సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణ, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు. ప్రవల్లిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, కండె సాహితిపోశం, కండె లక్ష్మిగట్టయ్యా, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ డి.ఈ దాసరి రాజ్ కుమార్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏ.ఈ సాన మధు, ఏఈఓ గుడికందుల అరవింద్, ఏంఎల్ హెచ్ పి కక్రావుల నవ్య, విద్యుత్ ఎస్ఈ కుమ్మరికుంట సతీష్, మిషన్ భగీరథ ఏ.ఈ అర్షనపల్లి సాయినిత్య, సెక్రటరీ గంగుల సంతోష్, ఏఎన్ఎం మన్నాల రాణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల్లో వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక బులిటెన్ విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజిరెడ్డి

• హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2026–27 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక :వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజి రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఋతు పవనాలు కీలకమని, సరైన సమయంలో, సమ పాళ్లలో, సరైన మోతాదులో వర్షాలు ఉంటేనే ఖరీఫ్ లో దిగుబడులు బాగుంటాయని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. పంటల సాగులో ఋతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలకు మధ్య చాలా వ్యవధి ఉండటం నష్టం కలిగిస్తుందని చెప్పారు. 2026 లో ఎల్లీనో ఉండనుందని, భారత వాతావరణ కేంద్రం ఇప్పటికే అంచనా వేసిందని, లాంగ్ పీరియడ్ యావరేజ్ ప్రకారం సాధారణ వర్షపాతం లో ఈ సంవత్సరం దేశంలో 90% ఉంటుంది అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సమపాళ్లలో వర్షపాతం ఉండే అవకాశాలు కనిపించడం లేదని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగా, అలాగే దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ నినో ప్రభావం పంటలపై తగ్గించేందుకు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విడుదల చేసిన బులిటన్లో కూరగాయలు, పండ్ల తోటలు, పూల పంటలతో పాటు ఔషధ, సుగంధ ద్రవ్య పంటలు అలాగే ప్లాంటేషన్ పంటలపై ప్రత్యామ్నాయ ప్రణాళికలు, యాజమాన్య పద్ధతులు పొందుపర్చినట్టు వైస్ ఛాన్సర్ తెలిపారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైకి ఘన స్వాగతం

• శాలువాతో సన్మానం.. స్వీట్లతో అభినందనలు • నూతన ఎస్సై సనత్ కుమార్‌కు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు • శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందించాలని ఆకాంక్ష



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సనత్ కుమార్ ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో నాయకులు ఎస్సైకి శాలువా కప్పి, స్వీట్లు తినిపించి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి స్నేహపూర్వక పోలీసింగ్‌కు ఎస్సై సనత్ కుమార్ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేసి పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బినవేణి పర్శరాములు, గడ్డం అజయ్, గట్టు వినయ్ గౌడ్, ఒజ్జా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, చట్టం ముందు అందరికీ సమాన న్యాయం అందించే దిశగా నూతన ఎస్సై సేవలు కొనసాగాలని నాయకులు ఆకాంక్షిస్తూ తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కు ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** విద్యా, సామాజిక, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మందికి స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, పులిపాటి విద్యాసంస్థల అధినేత, ఖమ్మం పౌరసమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండోసారి నియమితులైన సందర్భంగా పులిపాటి నగర్–2లోని పులిపాటి మినీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 2008లో భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా వాగ్దేవి విద్యా పురస్కారం అందుకున్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, పులిపాటి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు విద్య, ఆర్థిక సహాయం, అన్నదాన సేవలు అందిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. సమాజంలో ఆపద్బాంధవుడిగా, విద్యాదాతగా ఆయన సాధించిన గుర్తింపు అభినందనీయమన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర్నాథ్ లక్ష్మీనారాయణ నాయకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరిగి బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రముఖులు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి శ్రీకాంత్, కోదుమూరు భద్రయ్యా, కోదుమూరు జగన్నాథం, మాశెట్టి వరప్రసాద్, కొంకిమళ్ల మృత్యుంజయ గుప్తా, పాలవాయి వెంకటేశ్వర్లు, దాస శ్రీనివాసరావు, వజినేపల్లి చంద్రశేఖర్ గుప్తా, తేలుకుంట్ల ఓంకార్, వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, విద్యాల విశ్వనాథ్ గుప్తా, కాజా వెంకటేశ్వరరావు, సుగ్గల శ్రీహరి, గోపాలరావు, తాడికొండ అరవింద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పులిపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కౌన్సిలర్ శిరీష, వెంకట్ రవి కుమార్తె పుట్టినరోజు వేడుకలు





**మధిర ప్రతినిధి, జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** మధిర పట్టణంలో ఆర్కే ఫౌండేషన్,ఆదరణ సేవ ఫౌండేషన్, మదర్ తెరిస్సా సేవా సాధనం లో 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకటరవి కుమార్తె రియాన్స శ్రేష్ట పుట్టినరోజు సందర్భంగా బుధవారం పలు అనాధాశ్రమాలలో మహా అన్నదానం, స్వీట్లు, పండ్లు, బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత–రామనాథం 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు–రజిని పాస్టర్ చిరంజీవి ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్డులో ఆదరణ సేవ ఫౌండేషన్ లో రిహన్య శ్రేష్ట జన్మదిన వేడుకలు సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత చేతుల మీదగా వృద్ధులకి మతిస్థిమితం లేనివారికి పండ్లు స్వీట్లు నిత్యావసర సరుకులు భోజన వితరణ, అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమం అనంతరం, మదర్ థెరిస్సా సేవా సదనంలో కేక్ కటింగ్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఫౌండేషన్స్ వ్యవస్థాపకులు భోజనం, నిత్యవసర సరుకులు అందజేసిన దోర్నాల వెంకట రవి–శిరీష కి, వారి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు ఆశ్రమానికి తమ సహాయ, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 1 డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళి, గురుకుల ఇంగ్లీష్ లెక్చరర్ మారబత్తుల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు దోర్నాల మణిబాబు, కొత్తపల్లి రాంబాబు,కోట శ్రీను, దోర్నాల కుటుంబరావు, దోర్నాలసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

- పెద్దపల్లి అటవీ అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్
- ప్లాస్టిక్ రహిత పర్యావరణం, అటవీ సంరక్షణపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించిన అటవీశాఖ అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, బుధవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అటవీ అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం, సబితం గ్రామంలోని పర్యాటక ప్రాంతం (సబితం జలపాతం) వద్ద ?స్థానిక గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, వాటిని రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, అటవీ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది 32 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబితం గ్రామ సర్పంచ్ ఎస్.ఎన్. సరోజన, కానుపురం ఎస్.ఐ. శ్రీ ప్రసాద్, పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ. స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో రేంజ్ అధికారి టి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, అటవీ సంపదను కాపాడుకోవాలని ప్రజలను కోరారు. పర్యావరణ హితమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తును అందించవచ్చని వారు పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. వినయ్ నాయక్ అటవీశాఖ అధికారులు రమేష్, దేవదాస్, కొమురయ్య, నర్సయ్య, రహమతుల్లా ,అమీరుద్దీన్ ప్రదీప్, పవన్ కుమార్, తదితరులు,పాల్గొన్నారు.

# సౌమ్యుడి నుంచి సమరయోధుడిగా మారిన దాసరి ఢీ అంటే ఢీ

- దాసరి 2.0 ఎంట్రీ తో వేడెక్కిన పెద్దపల్లి రాజకీయం
- పేరు పలకకుండానే ప్రత్యర్థులకు ఘాటు కౌంటర్లు
- హామీల అమలు రైతు సమస్యలపై నిలదీస్తున్న మాజీ ఎమ్మెల్యే
- బి ఆర్ ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్
- బూస్టింగ్ ఇచ్చిన హరీష్ రావు పర్యటన




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి రాజకీయాలు ప్రస్తుత ఎండాకాలం కంటే ఎక్కువ వేడెక్కాయి. బయట భానుడు నిప్పులు చెరుగుతుంటే, లోపల రాజకీయ నాయకులు మాటల తూటాలతో మంటలు రేపుతున్నారు. కాలిపోతున్న వరి కొయ్యల కంటే రాజకీయ పొగలు సెగలే ఎక్కువగా కనిపిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ప్రశాంత స్వభావం, హుందాతనం, సంయమనానికి ప్రతీకగా గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇప్పుడు పూర్తిగా కొత్త అవతారంలో కనిపిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఎంతగా రెచ్చగొట్టినా తన స్థాయిని దాటని నాయకుడిగా పేరున్న దాసరి, ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్లలో మాత్రం తనదైన శైలిలో అధికార పక్షంపై విరుచుకు పడుతున్నారు. హామీల వైఫల్యాలను అస్త్రాలుగా మలుచుకుని అధికార పక్షానికి చెమటలు పట్టిస్తూ,ఊపిరి కూడా తీసుకోనివ్వకుండా నాన్ స్టాప్ గా ఫైరింగ్ చేస్తూనే ఉన్నాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు గుర్తుచేస్తూ అధికార పార్టీకి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాడు. సమాధానం చెప్పలేని స్థితిలో అధికార పక్షాన్ని నెట్టివేస్తూ పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నాడు. అయితే ఆయన విమర్శల్లో మరో ప్రత్యేకత కనిపిస్తోంది. ఎవరిపైనా నేరుగా పేరును కూడా ప్రస్తావించడం లేదు, కానీ వినేవారికి ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో స్పష్టంగా అర్థమయ్యేలా రాజకీయ చురకలు అంటిస్తున్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి పేరును కూడా తన నోటి నుండి రానీయకుండా రాజకీయంగా దాడి చేస్తున్న కేసీఆర్ వ్యూహాన్ని దాసరి కూడా అమలు చేస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటివరకు "సౌమ్యుడు"గా కనిపించిన దాసరి, ఇప్పుడు "సైలెంట్ స్ట్రైకర్"గా మారిపోయారని ఆయన అనుచరులు చెబుతున్నారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో ఆయన మాటల తీరు చూస్తే "దాసరి 2.0" ప్రారంభమైనట్టే కనిపిస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు సంబరపడు తున్నాయి. "సంగీతానికి చింతకాయలు రాలవు" అన్నట్టు, మరీ ఎక్కువ సహనం ప్రదర్శించడం వల్ల రాజకీయంగా నష్టపోయామని భావించిన దాసరి ఇక ప్రత్యక్ష దాడులకే మొగ్గు చూపుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే అధికార పార్టీ నాయకుల లాగా వ్యక్తిగత విమర్శలకు దిగకుండా, పాలనాపరమైన వైఫల్యాలు, హామీల అమలు, రైతాంగ సమస్యలు వంటి అంశాలనే ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. మరోవైపు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా రైతుల సమస్యలు, యూరియా,ధాన్యం కొనుగోళ్లు, మొక్కజొన్నల కొనుగోలు, సాగునీటి ఇబ్బందులు, విద్యుత్ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లో తిరిగి పట్టు సాధిస్తున్నది. దీనికి తోడు మొన్న జరిగిన మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన బి ఆర్ ఎస్ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని నింపింది అంటున్నారు. హరీష్ రావు కూడా దగ్గరుండి దాసరి ని ముందు నడవాలని చెప్పడం కార్యకర్తలకు ఆత్మవిశ్వాసాన్ని నింపినట్టు అయింది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గత ఎన్నికల్లో కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి సమీకరించుకోవడంలో బీఆర్ఎస్ సఫలమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆరు గ్యారెంటీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తమ వైపు తిప్పుకోగలుగుతున్నారు. దాసరి మనోహర్ రెడ్డి దూకుడు కూడా ఆ ప్రక్రియకు బలం చేకూరుస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం మాత్రం పెద్దపల్లి రాజకీయాల్లో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు మౌనమే ఆయుధంగా మలుచుకున్న దాసరి మనోహర్ రెడ్డి ఇప్పుడుమాటలనే తూటాలుగా, అస్త్రాలుగా మలుచుకున్నాడు. పెద్దపల్లి రాజకీయాల్లో దాసరి 2.0 నిజంగానే గేమ్ చేంజర్ అవుతుందా? లేక తాత్కాలిక రాజకీయ హీట్ కే పరిమితం అవుతుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనున్నది. అయితే ప్రస్తుతం ఏమాత్రం కూడా తగ్గేదేలే అంటూ ఢీ అంటే ఢీ అనే సందేశాన్ని ప్రత్యర్థులకు స్పష్టంగా పంపించాడనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

# బీసీ హక్కుల సాధన అందరి ధ్యేయం

**- బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్**



**రామగిరి,జూన్ 10(ది క్రైమ్ న్యూస్):** బీసీ హక్కుల సాధనకై బీసీలంతా సమైక్యంగా పోరాడాలి అని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, జాజుల శ్రీనివాస్ గౌడ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా మరియు ఉపాధి అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నామని నాయకులు తెలిపారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తాటికొండ శంకర్, మచ్చగిరి రాము, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు , బొమ్మగాని అనిల్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్, జంగపల్లి అజయ్‌కుమార్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి పెద్ద శ్రీనివాస్, యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్, బీజేపీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, వర్కాపురం మనోహర్, చిప్ప రాజ్‌కుమార్, గన్నవరం నరసయ్య, దయ్యాల సురేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసిన భూంపల్లి రాజయ్య





**మంథని (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులను కమాన్‌పూర్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు భూంపెల్లి రాజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. కమాన్‌పూర్ మండలం అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. భూంపెల్లి రాజయ్య మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సామాజిక, రాజకీయ అంశాలపై చురుకుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం భూంపల్లి రాజయ్య మంత్రి శ్రీధర్‌బాబు, మైనంపల్లి హనుమంతరావులకు శుభాకాంక్షలు తెలియజేసి, కమాన్‌పూర్ ప్రాంత అభివృద్ధికి తమ సహకారం కొనసాగించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి సహాయం అందజేత



**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** మృతుని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ద్వారా బియ్యం నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయితీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన బూర్ల రాజయ్య తమ్ముడు, బూర్ల లింగయ్య, వయసు 36 సంరాలు. అనారోగ్యంతో మరణించిన వార్త మాడిశెట్టి స్వామి ద్వారా సమాచారం అందుకున్న మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, తన ఫౌండేషన్ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం సిద్దిపల్లె గ్రామ సర్పంచ్ భర్త బంగారు మహేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలోబంగారుమహేష్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, స్వామిలతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

**కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**



**రామగిరి,జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఎవరికి కూడా ఓటీపీలు చెప్పకూడదని స్పష్టం చేశారు. యువత పెడదారిన పడకుండా చెడు అలవాట్లు గంజాయి మద్యానికి బానిసలు కాకుండా ముందస్తు జాగ్రత్తలను తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి అమ్మితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోపియంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఉప సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందాం

**గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్**



**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందామని గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామ పంచాయితి ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల"కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, అదేవిధంగా గ్రామ సభలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు,గ్రామస్థాయి అధికారుల దృష్టికి గ్రామ సమస్యలను తీసుకొని పోయి పరిష్కరించవలసిందిగా తెలపడం జరిగింది, అదేవిధంగా మండలస్థాయి అధికారులు గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన అధికారులకు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,,

## డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు





**నల్గొండ ప్రతినిధి, జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ డీసీసీ అధ్యక్షులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి పున్నా కైలాష్ నేతకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బ్రదర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని పున్నా కైలాష్ నేతకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ



**నల్గొండ ప్రతినిధి, జూన్ 10 (ది క్రైమ్ న్యూస్):** దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన శ్రీ బత్తుల ధనుంజయ రావు, శ్రీ ఉప్పుతల నరసింహారావు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో లారీ యార్డు పరిధిలోని పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొనడంతో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మిర్యాలగూడ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ మృతుల పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, తన వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ, కుటుంబ పెద్దలను కోల్పోయిన ఈ కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి. యూసుఫ్, అంగోతు హాతిరాం నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సోము సైదిరెడ్డి, రాయికింది సైదులు, పలసాని రాంరెడ్డి, రఫీ భాయ్, రామవత్ వినోద్ నాయక్, లాల్ అహ్మద్, శ్రీనివాస రెడ్డి, జహంగీర్, బుజ్జి, ఎం.ఎన్. రావు, చల్లా సుధాకర్, దుర్గారావు, వెంకయ్య, కొండలు, శ్రీను, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

**రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్**




**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** నేటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలందరూ బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన -- 99 రోజుల ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా బుధవారం రత్నాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ లింకులు, సోషల్ మీడియా మోసాల ఉచ్చులో పడొద్దని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా లింక్‌లకు స్పందించవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే తక్షణమే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని, వేధింపులు ఎదురైతే నిర్భయంగా ముందుకు రావాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర పనులు చేయవద్దని హెచ్చరించారు.

# ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

**● ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి ● మౌలిక వసతులు కల్పించండి ● పీర్జాదిగూడ పరిధిలో పారిశుద్ధ్య పనుల మెరుగుదల, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ● మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



**బోడుప్పల్ :(ది క్రైమ్ న్యూస్):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఏ.శైలజ లకు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజా పర్యటనలో భాగంగా పీర్జాదిగూడ, మేడిపల్లి, పర్వతాపురం పరిధిలోని పలు కాలనీలు,బస్తీలను సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు.

**ప్రధానంగా లేవనెత్తిన అంశాలు:**

**పారిశుద్ధ్య లోపాలు - దోమల బెడద:** అంతర్గత కాలనీల్లో క్రమం తప్పకుండా రోడ్లు ఊడ్చకపోవడం,వీధుల మూలల్లో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**రోడ్డు స్వీపింగ్ యంత్రాల ఏర్పాటు:** ప్రధాన రహదారుల శుభ్రత కోసం ఆధునిక రోడ్ స్వీపింగ్ మెషిన్లను వినియోగిస్తే పారిశుద్ధ్య సిబ్బంది అంతర్గత కాలనీల పరిశుభ్రతపై మరింత సమయం కేటాయించే అవకాశం ఉంటుందని సూచించారు.

**పాత పారిశుద్ధ్య విధానం అమలు:** గతంలో ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి నిర్దిష్ట ప్రాంత బాధ్యతలు అప్పగించిన విధానాన్ని తిరిగి అమలు చేసి జవాబుదారీతనాన్ని పెంచాలని కోరారు. **పీర్జాదిగూడ గుట్టలో సీసీ రోడ్ల నిర్మాణం:** పీర్జాదిగూడ గుట్ట పరిధిలోని ఇరుకైన గల్లీలలో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాల కారణంగా మట్టి కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడటం, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున తక్షణమే సర్వే నిర్వహించి సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమ హయాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,విద్యుత్ స్తంభాలు,స్ట్రీట్ లైట్లు,మంచినీటి పైప్‌లైన్లు,నల్లా కనెక్షన్లు వంటి అనేక మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు, పారిశుద్ధ్య సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజారోగ్యం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కోసం.. మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**● కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ బిజెపి పార్టీ నాయకులు..**



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సేవలో 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు తలారి రవి యాదవ్, బోడుప్పల్ కన్వీనర్ ఆదిములం కరుణాకర్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ ఫణిభూషణ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, దేశ సేవలో మరింత కాలం కొనసాగాలని ప్రార్థించినట్లు తెలిపారు.మోదీ నాయకత్వంలో కోట్లాది మంది హిందువుల చిరకాల ఆకాంక్ష అయిన రామమందిర నిర్మాణం పూర్తయిందని,జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ను రద్దు చేసి దేశ సమైక్యతను బలోపేతం చేశారని పేర్కొన్నారు. ముస్లిం మహిళల గౌరవాన్ని పరిరక్షించే దిశగా ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేసి వారికి న్యాయం చేశారని తెలిపారు.పేద ప్రజల సంక్షేమం కోసం కోట్లాది కుటుంబాలకు గృహాలు, ఉచిత రేషన్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు అందించారని, రైతుల కోసం పీఎం కిసాన్ వంటి పథకాలను అమలు చేశారని చెప్పారు. యువతలో ఆవిష్కరణలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వికసిత భారత్--2047 లక్ష్యంతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దేందుకు మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ మహత్తర సంకల్పం సాకారం కావాలని మల్లికార్జున స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బానుకుంట వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, జిల్లా నాయకులు ఆలయ ధర్మకర్త రసాల నర్సింగ్ రావు, జిల్లా కార్యదర్శి పద్మా రెడ్డి, బోడుప్పల్ కో కన్వీనర్లు బెజాడి బ్రహ్మం, గొల్లపూడి శ్రీనివాస్, మునిపాల పురుషోత్తం, జిల్లా నాయకులు వేమునూరి మురళీధర్, రాధిక రెడ్డి, తుపత్ ఆనంద్, గురునాథ్ రావు, ఆర్ వేణుగోపాల్, డి రాజిరెడ్డి, ధర్మపురి అరవింద్, వంశీ, అంజి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పత్తిపాక స్వామి, వేంకటపతి రాజు, లీలావతి, ఏ రమాదేవి, విజయారెడ్డి, కె శ్రీనివాస్, మాధవి, నవ్య రెడ్డి, వెంకటేష్, నరసింహ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టం తన పని తాను చేసుకుంటుంది.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదు

**● రాష్ట్ర మంత్రిని ఏకవచనంతో సంబోధించడం సరికాదు ● పుట్ట మధుకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు**




**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం రామగుండంలో పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాపాలనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని అన్నారు. చట్టబద్ధంగా పోలీసులు తమ విధులు నిర్వర్తిస్తున్నారని, దానిని రాజకీయ రంగు పులమడం సరికాదని పేర్కొన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్‌ను పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకెళ్లిన అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, దీనికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేదా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మంథని నియోజకవర్గంలో జరిగిన అనేక ఘటనల సందర్భంగా పోలీసులపై విమర్శలు చేయని పుట్ట మధుకర్, ప్రస్తుతం చట్ట ప్రక్రియ కొనసాగుతుండగా పోలీసులను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు విషయంలో అందుబాటులో ఉన్న ఆధారాల మేరకే పోలీసులు చర్యలు చేపట్టారని తెలిపారు. మంథని కోర్టులో న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో కేసును గోదావరిఖని కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. కేసు పత్రాలు, ఎఫ్ఐఆర్ తదితర అంశాలను సక్రమంగా సమర్పించాలని మాత్రమే న్యాయమూర్తి సూచించారని, కేసును తిరస్కరించినట్లు ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పుట్ట మధుకర్ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. ఒకవైపు భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని, మరోవైపు దుర్భాషలాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులను అవమానించేలా మాట్లాడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఏకవచనంతో సంబోధించడం రాజకీయ సంస్కృతికి మంచిది కాదన్నారు. గత పదేళ్ల పాలనలో జరిగిన ఘటనలను ప్రజలు మరచిపోలేదని, ప్రస్తుతం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురిచేసే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని పుట్ట మధుకర్‌కు హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, విచారణ పూర్తయ్యే వరకు సంయమనం పాటించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే సంకెళ్లా ...నిలదీస్తే అరెస్టులా

**● ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ ● రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్**



**రామగిరి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** ముత్తారం మండలానికి చెందిన బంద రాజు ఆత్మహత్య ఘటనలో బాధ్యులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోకుండా బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ అన్నారు.రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, అధికార దుర్వినియోగం చేసి ప్రజల హక్కులను కాలరాస్తున్న దుద్దిళ్ల కుటుంబ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్ మాట్లాడుతూ, అక్రమ కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగించాలనే ప్రయత్నాలను ఎవరూ సహించరని అన్నారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.అధికార అహంకారంతో సమాజాన్ని అణచివేస్తున్న దుద్దిళ్ల కుటుంబ పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారనీ  మండల సీనియర్ నాయకుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అడవి శ్రీరాంపూర్‌లో జరిగిన ఘటనలో అసలు నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతడిని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్పై అక్రమ కేసులు నమోదు చేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.టీబీజీకేఎస్ నాయకుడు నాగలి సాంబయ్య మాట్లాడుతూ, నిందితులపై చర్యలు తీసుకోకుండా నిజం మాట్లాడుతున్న పూదరి సత్యనారాయణ గౌడ్‌పై చర్యలకు దిగడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు. బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇజ్జగిరి సాకేత్ మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సి ఉందని, ఏ రాజకీయ పార్టీకి లేదా నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విధి నిర్వహణలో పక్షపాతం ప్రదర్శించే అధికారులపై భవిష్యత్తులో చట్టబద్ధమైన చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.పార్టీ సీనియర్ నాయకుడు పుల్లెల కిరణ్ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో 2014కు ముందు జరిగిన కక్షపూరిత రాజకీయాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని అన్నారు. అధికార బలంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, మళ్లీ అలాంటి రాజకీయాలను పునరావృతం చేయాలనే ప్రయత్నాలను ప్రజలు సహించరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల ప్రసాద్, ఆసం తిరుపతి, దామర శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, ధర్మల సంపత్, రొద్ద శ్రీనివాస్, సుభాన్ , ఇజ్జగిరి భూమయ్య, బొంకూరి పోశం, గండి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

**ఛత్రపతి యువసేన కమాన్ పూర్ మండల అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్**



**రామగిరి,జూన్ 10(ది క్రైమ్ న్యూస్):-** దాతల సహాయ సహకారాలు మరువలేనివని ఛత్రపతి యువసేన కమాన్ పూర్ మండల అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ అన్నారు. చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వేసవిలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికిగాను చాలామంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు మరియు అంబలిని అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని శేఖర్ తెలిపారు. చివరి రోజున లాట్కారి సాన్వి పుట్టినరోజు సందర్భంగా లాట్కారి గణేష్ అంబలి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ అంబలి కేంద్రంతో ఎందరికో ఇవే సాయిలు ఉపశమనం కలిగిందని మల్యాల శేఖర్ పేర్కొన్నారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వారి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగేపల్లి శ్రీనివాస్, నాయకులు గడప కృష్ణమూర్తి, గాండ్ల మోహన్, వెంగలి రాజయ్య, కోలేటి శివ, నగునూరి నరసయ్య, శివ శంకరయ్య, బెంగాలి రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గత 2 నెలలుగా నిర్వహించిన అంబలి పంపిణీ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగింపు

**అంబలి దాత : లాట్కారి సాన్వి , లాట్కారి గణేష్**




**మంథని జూన్ 10(ది క్రైమ్ న్యూస్):** తన జన్మదినం సందర్భంగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చిట్టితల్లి సాన్వి మీ జీవితంలో అమ్మవారి అపార ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, ఆనందాలు, విద్యాభివృద్ధి, విజయాలు సమృద్ధిగా కలగాలని కోరుకుంటున్నాము. ఎండల తీవ్రతలో ప్రజలకు చల్లదనం, ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగి అనేక మందికి ఉపయోగపడింది. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా నిర్వహించిన అంబలి పంపిణీ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా ప్రతిరోజూ అంబలి పంపిణీ కోసం విరాళాలు అందించిన దాతల సహకారం అభినందనీయం. మీ అందరి సహకారం వల్లే ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలకు మీ ఆశీస్సులు, సహకారం కొనసాగాలని కోరుకుంటున్నాము.

# వసతి గృహంలో ప్రవేశాలకు ఆహ్వానం

**ఎండపల్లి, జూన్ 10(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ అప్సర్ ఓ ప్రకటనలో తెలిపారు. హాస్టల్లో 78 సీట్లు ఖాళీగా ఉన్నాయని 3తరగతి నుండి 10తరగతి వరకు చదివే విద్యార్థులు కులం,ఆదాయం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు బోనఫైడ్ సర్టిఫికెట్లను దరఖాస్తులో జరిచేసి నేరుగా హాస్టల్లో ఇవ్వాలని పేర్కొన్నారు.

# నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసి పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పిలుపు
- పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలను అలంకరించిన సీపీ



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పిలుపునిచ్చారు. బుధవారం సాయుధ బలగాల విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఇటీవల సాయుధ బలగాల సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి సాధించిన సలీమ్, కొమురన్నలు కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అధికారులు సీపీకి పుష్పగుచ్ఛం అందజేయగా, వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను పోలీస్ కమిషనర్ అలంకరించి విధుల్లో రాణించాలని అభినందనలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ మాట్లాడుతూ, ఉన్నత పదవులు లభించినప్పుడు బాధ్యతలు కూడా అంతేస్థాయిలో పెరుగుతాయనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు అత్యంత ప్రతిస్పందనతో కూడిన మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు తమ నిరంతర శ్రమతో ఉన్నతాధికారుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్నారు. నూతనంగా పదోన్నతి పొందిన సబ్ ఇన్స్పెక్టర్లు సలీమ్, కొమురన్నలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# సబ్-ఇన్‌స్పెక్టర్లకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక సదస్సు

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సబ్-ఇన్‌స్పెక్టర్లకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, ఒత్తిడి నిర్వహణ అంశాలపై బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఆధ్వర్యంలో సీపీ కార్యాలయ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సాంద్ర పాల్గొని పలు అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, ఒత్తిళ్లను అవకాశాలుగా మలుచుకుంటేనే విజయాలు సాధ్యమవు తాయని అన్నారు. ఆర్థిక నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ జీవితం, ఉద్యోగ బాధ్యతల మధ్య సమతుల్యత ప్రతి అధికారికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పోలీసు శాఖ ఒక విశ్వసనీయ బ్రాండ్ అని, దానికి తగిన నైతిక విలువలు, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథాన్ని ప్రతి అధికారి పాటించాలని సూచించారు. దర్యాప్తుల్లో నిజాయితీ, నిబద్ధతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. అపజయాలను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలని, నిరంతర అభ్యాసం, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని సీపీ తెలిపారు. సమాజంలో ఆదర్శప్రాయమైన పోలీసు అధికారులుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





# మోదీ 12 ఏళ్ల సుసంపన్న పాలనకు ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పఠనం

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గంగారం హనుమాన్ ఆలయం, హుడా కాలనీ శివాలయంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పఠనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. 4,399 రోజులు, 1,05,576 గంటల పాలనలో అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి రైతు సన్మాన్ నిధి పథకం ద్వారా 11 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో రూ.4.3 లక్షల కోట్లకు పైగా నేరుగా జమ చేశారని, వ్యవసాయ ఉత్పత్తి, పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో 99 దేశాలకు టీకాలను అందించడం, జీ-20 శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా భారత ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా పెరిగిందన్నారు.



దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ జాతీయ రహదారుల విస్తరణ, గ్రామీణ రహదారుల నిర్మాణం, వందే భారత్ రైళ్ల ప్రవేశపెట్టడం, విమానాశ్రయాల సంఖ్య పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. అలాగే చీనాబ్ రైల్వే వంతెన, అటల్ సొరంగ మార్గం, పంబన్ వంతెన వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు దేశ అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. ప్రారంభ సంస్థల భారత్ కార్యక్రమం, స్వావలంబన భారత్, స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం, స్వచ్ఛ భారత్, దృఢమైన భారతదేశం వంటి కార్యక్రమాల ద్వారా యువత, మహిళలు, రైతులు, పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేరువైందని, విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. తెలంగాణలో కూడా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి నమూనా అమలైతే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంలో తెలంగాణ ముందువరుసలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బల్దా అశోక్, రాఘవేందర్ రావు, వసంత్ కుమార్ యాదవ్, అనిల్ గౌడ్, మాణిక్ రావు, సింధూ రెడ్డి, రామ్ రెడ్డి, జితేందర్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, పద్మ, దేవాల్ యాదవ్, రమేష్, అర్జున్, గణేష్, రమణయ్య, మేరీ, జ్యోతి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ లాగింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం: సీపీ రమేష్

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వాటర్ లాగింగ్ పాయింట్ల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సూచించారు. బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాలను పరిశీలించి మూలకారణాలను గుర్తిస్తున్నామని తెలిపారు. నాలాల్లో పూడిక, ఆక్రమణలు, నీటి పారుదల మార్గాల్లో అడ్డంకులు సమస్యలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో గుర్తించిన 53 వాటర్ లాగింగ్ పాయింట్లలో ప్రతి ప్రాంతానికి ప్రత్యేక ఇన్‌చార్జ్ అధికారులను నియమించామని చెప్పారు. అవసరమైన చోట్ల పైపుల ఏర్పాటు, డ్రైనేజీ మెరుగుదల, ఇంజినీరింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ డీసీపీ శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ వాటర్ లాగింగ్ పాయింట్లపై సమగ్ర అధ్యయనం నిర్వహిస్తున్నామని, వివిధ శాఖలతో కలిసి శాశ్వత పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మొత్తం 53 వాటర్ లాగింగ్ పాయింట్లపై సమీక్ష నిర్వహించగా, 42 ప్రాంతాల్లో ఇప్పటికే పరిష్కార చర్యలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగవంతం చేసి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో హైడ్రా, జలమండలి, విద్యుత్, ఇరిగేషన్, హెచ్ఎండీఏ, ట్రాఫిక్ పోలీసు శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం పెద్దపల్లి డీసీపీ

## - గోదావరిఖని డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి సందర్శించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న యువకులతో డీసీపీ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి,చికిత్స విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు.అక్కడ వారికి వైద్య చికిత్సతో పాటు మానసికంగా మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాగే గంజాయి సేవించే వారిని గుర్తించి వారిని ఆ అలవాటు నుంచి దూరం చేస్తే సరఫరా కూడా తగ్గే అవకాశముందని డీసీపీ అన్నారు. తల్లిదండ్రులు,పెద్దలు తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తారని, పాజిటివ్‌గా తేలిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తామని తెలిపారు. నిపుణులైన వైద్యుల సహాయంతో మత్తు బారిన పడిన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లాను నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డీసీపీ రామ్ రెడ్డి కోరారు.ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ పెద్దపల్లి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వైద్య అధికారులు, సిబ్బంది, గంజాయికి బానిసై డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న వారితో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటారు.



# వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..?

ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

# గుడ్లలో కంటే ఎక్కువ ప్రొటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..



శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రోటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..



ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

# ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..? అమేజింగ్ అంతే..

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.




# ఆల్ఫా టీజర్ విడుదల

### భారీ యాక్షన్ సీన్లతో కొత్తగా ఆలియా భట్


యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌÷ట్లు, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ

### బాలకృష్ణ జన్మదినోత్సవం అభినందనలు తెలిపిన ప్రముఖులు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటప్రస్థానం ఒక అద్భుతం. ఆయన జన్మదినం సందర్భంగా చిత్ర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగుతున్న బాలయ్య కెరీర్‌లో ఎన్నెన్నో అపూర్వ విజయాలు, మరెవరికీ సాధ్యంకాని రికార్డులు. వసూళ్ల పరంగానే కాదు, థియేటర్లలో అత్యధిక రోజులు ప్రదర్శించబడిన సినిమా కూడా బాలయ్య పేరుతోనే ఉంది. బాలకృష్ణ పని అయిపోయింది అని విమర్శకులు భావించిన ప్రతిసారీ మాస్ కంబ్యాక్ ఇవ్వడమే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త రికార్డులతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఐదవ కుమారుడిగా 1960 జూన్ 10న బాలకృష్ణ జన్మించారు. తండ్రి నేర్పిన అపారమైన వృత్తి నిబద్ధత, క్రమశిక్షణ, తల్లి బసవరామతారకం అందించిన ప్రేమానురాగాలు బాలయ్యను ఒక విలక్షణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాయి. ఓవైపు బడిలో పాఠాలు చదువుకుంటూనే 1974లో ఎన్టీఆర్ నటించిన తాతమ్మకల సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయ్యాడు బాలయ్య. అన్నదమ్ముల అనుబంధం, వేములవాడ భీమకవి, దానవీరశూరకర్ణ, శ్రీమద్విరాటపర్వము, శ్రీతిరుపతి వేంకటేశ్వర కళ్యాణం, రౌడీరాముడు-కొంటె కృష్ణుడు, అనురాగదేవత, సింహం నవ్వింది, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర' వంటి చిత్రాలలో తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించి మెప్పించాడు బాలయ్య. 1984లో సాహసమే జీవితం సినిమాతో సోలో హీరోగా మారారు. కానీ ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు. తొలిమూడు సినిమాలు ఫ్లాప్ అవడంతో బాలయ్యపై విమర్శలు వచ్చాయి. కానీ నాలుగవ సినిమాగ వచ్చిన మంగమ్మగారి మనవడు'తో బాలయ్య తన పవర్ ఏంటో చూపించాడు. ఆ సినిమా ఏకంగా 565 రోజులు ఆడి రికార్డులు క్రియేట్ చేసింది.




# కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది

### రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ. 332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ. 220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ. 440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ. 332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ. 108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.




# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా

### పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట

ప్రకృతిని ప్రేమించడం.. అనుభవించడం.. ఆస్వాదించడం..ఆనందించడం అందరికీ తెలుసు. కాన ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు - ఆనందాలు, బాధలు - భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు. 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. అప్పటివరకు కేవలం స్టూడియో సెట్టింగులకే పరిమితమైన తమిళ సినిమాను నిజమైన పల్లెటూరి లొకేషన్లలోకి తీసుకెళ్లి సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. ఎలాంటి మేకప్ లేకుండా హీరోలను చూపించడం, ఎలాంటి అదనపు సొగసుల జోలికి వెళ్లకుండా సహజంగా ఉన్న అమ్మాయిలను హీరోయిన్లుగా పరిచయం చేయడంతో అప్పటి సినీ సంప్రదాయాలను తిరగరాశారు. కేవలం గ్రామీణ చిత్రాలకే పరిమితం కాకుండా, 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో ఎర్ర గులాబీలు) వంటి సైకో థ్రిల్లర్ చిత్రాలతో తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగులో ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' (1981) చిత్రం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన తీసిన 'వేదం పుదిదు' సినిమా సమాజంలో పెద్ద చర్చకు దారితీసింది. రాధిక, రాధ, రేవతి, కార్తీక్, విజయశాంతి వంటి ఎందరో నటీనటులను ఆయనే వెండితెరకు పరిచయం చేశారు. భారతీరాజా ప్రతిభకు ఎన్నో అవార్డులు దాసోహమన్నాయి. ఆయన తన కెరీర్‌లో దాదాపు 40 చిత్రాలకు దర్శకత్వం వహించి, 'ఇయక్కునార్ ఇమయం (దర్శక శిఖరం)' అనే బిరుదును పొందారు. జాతీయ అవార్డులు: వివిధ విభాగాల్లో మొత్తంగా 6 జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఇందులో తెలుగు చిత్రం 'సీతాకోకచిలుక'కు ఉత్తమ ప్రాంతీయ చిత్ర అవార్డు కూడా ఉంది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ 2004లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. వీటితో పాటు 4 ఫిలింఫేర్ అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులు, నంది అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా నటుడిగానూ అలరించారు. 'ఆయుధ ఎళుతు', 'పాండియనాడు', 'తిరుచిత్రంబలమ్' (తిరు), గతేడాది వచ్చిన విజయ్ సేతుపతి 'మహారాజా' చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించారు. మోహన్‌లాల్ 'తుడరుమ్'లో చివరిసారి తెరపై కనిపించారు. అలాగే ఆయన నటించిన 'పులవర్' చిత్రం ఇంకా విడుదల కావాల్సిఉంది. భారతీరాజా తర్వాతితరం చిత్రనిర్మాతల కు శిక్షణ ఇవ్వడానికి 'భారతీరాజా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా'ని స్థాపించారు.




# దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదల

### చిత్ర వర్గాల్లో బలమైన టాక్

కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బ్జడెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా సమాచారం ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com